RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 254 ఆదివారం 13 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ఈ నెల 14 నుంచి

# భూభారతి అమలు!




- భూభారతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- పైలట్ ప్రాజెక్టు కోసం మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడి
- ప్రజల నుంచి సలహాలు,సూచనలు

# కాంగ్రెస్‌పై మండిపడ్డ కేటీఆర్



- రజతోత్సవ సభకు అనుమతివ్వలేదని ఆరోపణ
- మార్చి 28న అనుమతికి అప్లై చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదు

2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్ ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు.మార్చి 28న అనుమతికి అప్లై చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు.

- మిగతా 2 లో

## యాపిల్‌కు

# ట్రంప్ గుడ్‌న్యూస్




- సుంకాల నుంచి ఫోన్లు, కంప్యూటర్లకు మినహాయింపు
- అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తాజాగా మార్గదర్శకాలను జారీ
- చైనా మినహా మిగిలిన దేశాలపై వేసిన సుంకాలను ఇటీవల ట్రంప్ వాయిదా వెల్లాయ్

# బీజేపీపై కుట్రలు..




- ★ పురందేశ్వరి షాకింగ్ కామెంట్స్
- ★ అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తారని మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం
- ★ మోదీ ప్రధానమంత్రి అయిన నాటి నుంచే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారు
- ★ విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు
- ★ 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా బూత్ లెవల్‌లో కార్యక్రమాలు




## సోనియా, రాహుల్ గాంధీకి ఈడీ బిగ్ షాక్..

- కేసు దర్యాప్తులో జప్తు చేసిన రూ.661 కోట్ల స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ
- ఢిల్లీ, ముంబయి, లక్నోలోని ఆస్తులపై ఈ మేరకు నోటీసులు అతికించినట్లు ఓ ప్రకటన

## తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా నాగేంద్రన్

- ఎన్నికలో అమిత్ షా మార్క్?!
- నాగేంద్రన్ పేరును ప్రతిపాదించిన అన్నామలై- ఒక్కరే నామినేషన్ దాఖలు
- అన్నాడీఎంకే, బీజేపీ మధ్య కుదిరిన పొత్తు
- అంతకుముందు రాష్ట్ర అధ్యక్ష పదవికి నాగేంద్రన్ పేరును కె.అన్నామలై, కేంద్రమంత్రి ఎల్.మురుగన్, కేంద్ర మాజీ మంత్రి పోన్ రాధాకృష్ణన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ ప్రతిపాదన




# వరంగల్ సభను విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.

- కాంగ్రెస్ పాలన ప్రజలకు అర్థమైంది
- అభివృద్ధి మరిచి ఆర్భాటాలకు పోటీ పడుతున్న మంత్రులు
- మునుగోడులో ఫ్లోరోసిస్ మామారిని రూపుమాపిందే కేసీఆర్
- సన్న బియ్యం పేరుతో ప్రజలను దగా చేస్తున్న ప్రభుత్వం
- బెల్ట్ షాపులు బంద్ అని కల్తీ మద్యానికి తెరలేపిన అధికార పార్టీ నాయకులు
- కాంగ్రెస్ అంటే మోసం.... కెసిఆర్ అంటే నమ్మకం
- చండూరు పార్టీ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే

**చండూరు, ఏప్రిల్ 12: తెలంగాణ సేన:** ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మునుగోడు మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం చండూర్ లోని భారతి చంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన బిఆర్ఎస్ పట్టణ మరియు మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతులేని హామీలిచ్చి




ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరిపాలన ప్రజలకు అర్థమైందని, కెసిఆర్ పరిపాలనలో అమలైనటువంటి పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజల నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డిదే అని ఆయన ఎద్దేవ చేశారు.

**మునుగోడు లో ఫ్లోరోసిస్ రక్కసిని పారదోలిందే కేసీఆర్**

తాగు నీటి కోసం 60 ఏళ్లుగా అల్లాడిన మునుగోడు నియోజకవర్గ ప్రజలకు, ఫ్లోరోసిస్ మహమ్మారితో జీవచ్ఛవాలుగా బతుకుతున్న మునుగోడు ప్రాంత వాసులకు మిషన్ భగీరథ పేరుతో అన్ని గ్రామాలకు త్రాగునీరు ఇచ్చి ఫ్లోరోసిస్ రక్కసిని రూపుమాపిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. అందుకే కాంగ్రెస్ అంటే మోసం అని కెసిఆర్ అంటే నమ్మకం అని ప్రజలు గ్రహించారని ఆయన తెలిపారు.

**అభివృద్ధిని మరిచి ఆర్భాటాలకు పోటీపడుతున్న మంత్రులు**

ఈ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని మరిచిపోయి, పరిపాలనను గాలికి వదిలేసి, ప్రజలకు మేలు చేయకుండా కేవలం ఆర్భాటాల కోసమే మంత్రులు ఒకరికొకరు పోటీ పడుతున్నారని ఆయన విమర్శించారు. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి డబ్బులు లేవని చేతులెత్తేస్తున్న ఈ ప్రభుత్వం మంత్రులు హెలికాప్టర్లో తిరగడం కోసం పోటీలు పడుతూ ప్రజాధనం లూటీ చేస్తున్నారని ఆయన అన్నారు.

**సన్న బియ్యం పేరుతో ప్రజలను దగా చేస్తున్న ప్రభుత్వం**

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నామని గప్పాలు కొడుతూ గొప్పలు చెబుతున్నారు గాని ప్రజలను మోసగిస్తూ బియ్యం లో 5 శాతం నూకలకు ఎఫ్సీఐ అనుమతి ఉంటే దానిని వీళ్లు 25% నూకలు ఉండొచ్చని అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనించాలన్నారు. ఇది ప్రజలను మోసగించడం కాదా అని ఆయన ప్రశ్నించారు.

**రైతులకు అన్యాయం చేసిన ప్రభుత్వం**

కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో అన్నదాతలకు పెట్టుబడి సాయం అందిస్తే ఎన్నికల్లో గెలిస్తే మేము సహాయాన్ని పెంచుతామని అబద్ధపు మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 12.50 కోట్ల రూపాయలు రైతుబంధు ఎగనాం బెట్టి, ఆ డబ్బులనే కొద్దిమందికి రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని, అది కూడా ఇబ్బడి ముబ్బడిగా ఆ పార్టీ నాయకులకే చేశారని ఆయన ఎద్దేవ చేశారు.

**బెల్ట్ షాపులు బంద్ అన్నారు కల్తీ మద్యానికి తెర లేపారు**

మునుగోడు నియోజకవర్గం లో బెల్ట్ షాపులు బందు చేయాలని హుకుం జారీ చేసిన స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ కల్తీ మద్యానికి అడ్డాగా మారుతుంటే ఏం చేస్తున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యం తెచ్చిన దాంట్లో అనుచరులే ఉన్నారని ఇందులో ఆయన వాటా ఎంత అంటూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ ఎమ్మెల్యే ఈ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని బెల్ట్ షాపులు రద్దు అని బాటిల్ ధరలు పెంచారని కానీ బెల్ట్ షాపులు అలాగే ఉన్నాయంటూ విమర్శించారు. ఒంటె పెదవుకి నక్క ఆశపడ్డట్టుగానే ఆయన మంత్రి పదవి కోసం ఎదురు చూస్తున్నారని ఆయనకు మంత్రి పదవి వచ్చేది లేదు ఈ నియోజకవర్గం అభివృద్ధి


- మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

ఆదివారం 13 - 04 - 2025

## మొదటిపేజీ తరువాయి

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు సత్తా



కళాశాలల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు ఫస్టియర్ లో 47 శాతం, సెకండియర్ లో 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఫస్టియర్ లో 11 శాతం, సెకండియర్ లో 9 శాతం పెరుగుదల నమోదైంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, కేంద్రీకృత మూల్యాంకనం, పర్యవేక్షణ, నూతన సమయపాలన, 100 రోజుల సక్సెస్ కార్యక్రమం, తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, సంరక్షకుల వ్యవస్థ... ఇలా విద్యా రంగంలో మేము ప్రవేశపెట్టిన సంస్కరణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయి" అని చంద్రబాబు వివరించారు.

## సోనియా, రాహుల్ గాంధీకి ఈడీ బిగ్ షాక్..



నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఈడీ షాకిచ్చింది. ఈ కేసు దర్యాప్తులో జప్తు చేసిన రూ.661 కోట్ల స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసింది.నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీలాండరింగ్ కేసులో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాకిచ్చింది. ఈ కేసు దర్యాప్తులో జప్తు చేసిన రూ.661 కోట్ల స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంది. ఢిల్లీ, ముంబయి, లక్నోలోని ఆస్తులపై ఈ మేరకు నోటీసులు అతికించినట్లు ఓ ప్రకటనలో చెప్పింది. సంబధిత ఆస్తులను ఖాళీ చేయాలని.. లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని చెప్పింది.చట్టం కింద ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. అయితే నేషనల్ హెరాల్ట్ పత్రికకు అసోసియేటెడ్ జర్నర్స్ (%ూజీ%) ప్రచూరణకర్తగా ఉంది. దీనికి 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' యాజమాన్య సంస్థ. సోనియా, రాగుల్ గాంధీలతో పాటు మరికొందరు పార్టీ నేతలు ఇందులో ప్రమోటర్లుగా ఉన్నారు. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90.21 కోట్లను వసూలు చేసుకునే అంశంలో యంగ్ ఇండియన్‌లో ఆర్థిక అవకతవకలు జరిగాయనే ఆరోపణలున్నాయి. దీనిపైనే ఈడీ దర్యాప్తు చేస్తోంది.అయితే 2023 నవంబర్‌లో సంబంధిత స్థిరాస్తులతో పాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో ఉన్న యంగ్ ఇండియన్‌కు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది. ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌ను ఇప్పటికే ఈడీ విచారణ చేసింది. వాళ్ల స్టేట్‌మెంట్లు కూడా రికార్డ్ చేసింది. తాజాగా దానికి సంబంధించిన స్థిరాస్తులు స్వాధీనం చేసుకునేందుకు నోటీసులు పంపించింది.

## నాడు కోవిడ్-19.. నేడు ట్రంప్ సుంకాలు

కుదేలైపోతుంటాయి. కానీ భారత్ మాత్రం సంక్షోభాల నుంచి సరికొత్త అవకాశాలను సృష్టించుకుని పైకి ఎదుగుతోంది. ఇందుకు ఉదాహరణ కోవిడ్-19 సంక్షోభమే. కరోనా మహమ్మారి చైనా నుంచి విస్తరించి యావత్ ప్రపంచాన్ని చుట్టేసి ఉక్కిరిబిక్కిరి చేసిన సమయానికి భారత్ సర్జికల్ మాస్కులు, గ్లౌజులు సహా అనేక మెడికల్ పరికరాల కోసం దిగుమతులపైనే ఆధారపడాల్సిన స్థితిలో ఉంది. కానీ అతికొద్ది కాలంలోనే భారత్ స్వయంసమృద్ధిని సాధించడంతో పాటు ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. ఆ తర్వాత యావత్ ప్రపంచానికే కోవిడ్-19 వ్యాక్సిన్లు అందజేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆ తర్వాత కూడా ఉక్రెయిన్-రష్యా యుద్ధం రూపంలో మరో సంక్షోభం తలెత్తినప్పుడు.. ప్రపంచం రెండుగా చీలిపోయింది. అయితే ఆ వర్గం లేదంటే ఈ వర్గం అన్నట్టుగా మిగతా దేశాలన్నీ వ్యవహరిస్తే.. భారత్ మాత్రం ధైర్యంగా తటస్థ వైఖరిని అవలంబించింది. అంతేకాదు.. రష్యాను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో ఆ దేశ ఉత్పత్తులపై నాటూ దేశాలు ఆంక్షలు పెట్టినప్పుడు.. రష్యా చమురును అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి భారత్ తన అవసరాలు తీర్చుకుంది. గత పదేళ్లకాలంలో ఇలాంటి విజయగాథలు ఎన్నో కనిపిస్తాయి. అయితే ఇప్పుడు తాజాగా మరో సంక్షోభం తలెత్తింది. అది అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వివిధ దేశాలపై విధించిన సుంకాల రూపంలో ఎదురైంది. అయితే.. 90రోజులు సుంకాలకు బ్రేక్ వేసినా.. ముందుముందు ఈ సంక్షోభాన్ని భారత్ ఎలా ఎదుర్కోబోతుంది అన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న.

**అమెరికా సుంకాలు: భారత్‌కు సంక్షోభమా, వరమా?**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్యంలో కొత్త అలజడిని సృష్టించారు. చైనాతో సహా వివిధ దేశాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచడం ద్వారా ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నారు. ఈ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టాక్ మార్కెట్లు భారీ కుదుపునకు గురయ్యాయి. రక్తమోడేలా నష్టాలబాట పట్టాయి. దీంతో తాత్కాలికంగా తన నిర్ణయంపై 90 రోజుల 'స్టే' విధించుకున్న ట్రంప్ చైనాపై మాత్రం వెనుకడుగు వేయలేదు. ఆ దేశంపై మొదట ప్రకటించిన 54% సుంకాన్ని ఏకంగా 125%కి పెంచినట్లు ప్రకటించారు. ఇతర దేశాలపై 90 రోజుల విరామంతో 10% బేస్‌లైన్ సుంకాన్ని కొనసాగించారు. ఈ పరిణామాలు భారత్‌కు సవాళ్లను, అవకాశాలను రెండింటినీ తెచ్చిపెడుతున్నాయి. కోవిడ్-19 సంక్షోభ సమయంలో భారత్ తనను తాను ఉత్పత్తి కేంద్రంగా మలచుకున్న విధానంతో పోల్చితే, ఈ సుంకాలు భారత్‌కు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో విశ్లేషిద్దాం.

**కోవిడ్-19 సంక్షోభం అమెరికా సుంకాలు: సారూప్యతలు, వ్యత్యాసాలు**

2020లో కోవిడ్-19 మహమ్మారి సరఫరా గొలుసులను ఛిన్నాభిన్నం చేసినప్పుడు, చైనాపై ఆధారపడిన అనేక అంతర్జాతీయ సంస్థలు ప్రత్యామ్నాయ గమ్యస్థానాల కోసం చూశాయి. భారత్ ఈ సంక్షోభాన్ని వరంగా మలచుకుంది. "మేక్ ఇన్ ఇండియా" మరియు "ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్" (%ూా×%) పథకాల ద్వారా ఎలక్ట్రానిక్స్, ఫార్మా, టెక్స్‌టైల్స్ వంటి రంగాల్లో ఉత్పత్తిని పెంచింది. ఫాక్స్‌కాన్, శామ్‌సంగ్ వంటి సంస్థలు చైనా నుంచి భారత్‌కు తమ యూనిట్లను తరలించాయి. దీని ఫలితంగా, 2023 నాటికి భారత్ మొబైల్ ఫోన్ ఎగుమతులు %వి%20 బిలియన్లకు చేరాయి, ఐఫోన్ తయారీలో 25% వాటాను లక్ష్యంగా పెట్టుకుంది.ఇప్పుడు, అమెరికా సుంకాలు కూడా చైనాపై ఒత్తిడిని పెంచుతున్నాయి. 125% సుంకాలతో చైనా ఉత్పత్తులు అమెరికా మార్కెట్‌లో ఖరీదైనవిగా మారాయి. దీంతో సంస్థలు భారత్, వియాత్నాం వైపు చూస్తున్నాయి. కోవిడ్ సమయంలో సరఫరా సమస్యలు వస్తు రవాణాపై ప్రభావం చూపితే, ఇప్పుడు సుంకాలు ఆర్థిక ఒత్తిడి ద్వారా అదే ఫలితాన్ని సాధిస్తున్నాయి. అయితే, కోవిడ్ సంక్షోభం ఒక అత్యవసర పరిస్థితి కాగా, సుంకాలు ఒక దీర్ఘకాల వాణిజ్య విధానం. ఇది భారత్‌కు స్థిరమైన ప్రయోజనాలను అందించే అవకాశం ఉంది. అలాగని సవాళ్లు కూడా లేకపోలేదు.

**భారత్‌పై ప్రభావం - ప్రయోజనాలు**

తయారీ కేంద్రంగా అవకాశం: చైనాపై 125% సుంకాలు, వియాత్నాంపై 46%, బంగ్లాదేశ్‌పై 37% సుంకాలతో భారత్ (26%) సాపేక్షంగా తక్కువ సుంకాలతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్, మెషినరీ రంగాల్లో భారత్ ఎగుమతులు పెరిగే అవకాశం ఉంది. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (%+ు=×%) ప్రకారం, చైనా, తైవాన్ నుంచి సప్లై చైన్ తెగిపోయి, భారత్‌కు లబ్ధి చేకూర్చే అవకాశం ఉంది.ఎగుమతి పోటీతత్వం: అమెరికా మార్కెట్‌లో చైనా ఉత్పత్తులు ఖరీదైనవిగా మారడంతో, భారత టెక్స్‌టైల్స్, ఫార్మా ఉత్పత్తులు పోటీపడే అవకాశం పెరుగుతుంది. కోవిడ్ సమయంలో ఫార్మా ఎగుమతులు పెరిగినట్లే, ఇప్పుడు కూడా ఈ రంగం లబ్ధి పొందవచ్చు.ఆర్థిక వృద్ధి: ఎగుమతులు పెరిగితే, భారత్ జీడీపీలో సానుకూల మార్పు కనిపిస్తుంది. కోవిడ్ తర్వాత డిజిటల్ ఎకానమీ %వి%1 ట్రిలియన్ వృద్ధికి దోహదపడినట్లే, సుంకాలు కూడా "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడవచ్చు.

# కాంగ్రెస్‌పై మండిపడ్డ కేటీఆర్

### మొదటిపేజీ తరువాయి



తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. "రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమే," అని స్పష్టం చేశారు.బస్సుల కోసం ఇప్పటికే 10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీఆర్, "ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం" అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని "పెద్ద ఫేక్"గా అభివర్ణించిన కేటీఆర్, ఆయన బదులుగా "అపరిచితుడు" అని విమర్శించారు.తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కేటీఆర్ వ్యాఖ్యల ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. "బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి," అంటూ సవాల్ విసిరారు.

# వరంగల్ సభను విజయవంతం చేయాలి

### మొదటిపేజీ తరువాయి



జరిగేది లేదంటూ విమర్శలు గుప్పించారు. చండూరును సస్యశ్యామల చేస్తానని చెప్పి చండాలం చేశారంటూ మండిపడ్డారు. రోడ్డు విస్తరణకు తానే 30 కోట్లు తెచ్చానని అలాగే అనేక గ్రామీణ రోడ్లకు మంజూరి తెచ్చానని తెలిపారు. తాను తెచ్చిన నిధులకే పనులు పూర్తి చేయించడంలో విఫలమైన ఎమ్మెల్యే అయిన కొద్దిపాటి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు తప్ప కొత్తగా నిధులు తెచ్చింది ఏమీ లేదని ఆయన అన్నారు. అధికారులు, పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన సూచించారు. తమ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని వచ్చేది ముమ్మాటికి బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వడ్డీకి వడ్డీ చెల్లిస్తామంటూ హెచ్చరించారు. రాష్ట్రంలో పాలనా వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని పాలు ఏంటియో నీళ్లు ఏంటో ప్రజలు తెలుసుకున్నారు అన్నారు. పాలకులు అభివృద్ధిని మరిచి కమిషన్లకు, సంపాదనకు ఎగబడ్డారని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు హెలికాప్టర్లలో తిరిగేందుకు పోటిపడి తిరుగుతున్నారు అంటూ ఎద్దేవా చేశారు. హామీలు అమలు చేయకపోగా గత సంక్షేమ పథకాలను కూడా కొనసాగించే పరిస్థితి లేదని లేదన్నారు ఈ ప్రభుత్వానికి సిగ్గు శరం ఉంటే వెంటనే గద్ద దిగాలని తెలిపారు.

**గోడపత్రికల ఆవిష్కరణ**

వరంగల్ లో జరిగే బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికలను ఈ సమావేశంలో ఆయన ఆవిష్కరించారు. కార్యకర్తల కోసం బిఆర్ఎస్ పార్టీ చరిత్ర, పోరాటాలు, పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వంటి కార్యక్రమాలతో ప్రత్యేకంగా రూపొందించిన డైరీలను సమావేశానికి విచ్చేసిన కార్యకర్తలకు అందజేశారు.మండల పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మరు బోయిన వెంకన్న, కొత్త పాటి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పాల్వాయి స్రవంతి రెడ్డి, మునగాల నారాయణరావు, తోకల వెంకన్న, గుర్రం వెంకటరెడ్డి,అన్నపర్తి శేఖర్, యత్తపు మధుసూదన్ రావు, ఉజ్జిని అనిల్ రావు, గుంటి వెంకటేశం, కురుపాటి సుదర్శన్, బొడ్డు సతీష్, తేలు కుంట్ల శేఖర్, జానయ్య, మాధగోని వెంకటేశం పెండ్యాల గీత,సువర్ణ, పెద్దగోని వెంకన్న, బోయపల్లి రమేష్, రామన్న, గుండమల్ల వెంకటేశం, పెండోట వెంకటయ్య, హరినాధరావు, కట్కూరి సత్తయ్య, ఇరిగి గురునాథం, బొడ్డు మురళీమోహన్, బొమ్మరబోయిన వెంకటేశం, నందికొండ నర్సిరెడ్డి, మెండు వెంకటరెడ్డి, చొప్పరి శంకర్, జాల వెంకటేశం, ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు, గాలింక రాంబాబు, వెంకటాచారి, జగదీష్, రామకృష్ణ, స్వామి గణేష్, సురేష్, మహేష్, శంకర్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.ళి8:26 జూఎ, 12/4/2025ర% ం91 99512 47932: దయచేసి వార్త మొదటి పేజీలో పెట్టగలరు.

# బీజేపీపై కుట్రలు..

### మొదటిపేజీ తరువాయి



మోదీ ప్రధానమంత్రి అయిన నాటి నుంచే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి వ్యాఖ్యానించారు. ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా బూత్ లెవల్‌లో కార్యక్రమాలు చేపట్టామని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తారని మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేశారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలోనే రాజ్యాంగంలో ఎక్కువసార్లు సవరణలు జరిగాయని చెప్పారు. ముస్లింల ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని స్వార్థంతో కాంగ్రెస్ నేతలు మోదీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. బీజేపీ రాజ్యాంగంలో 22 సవరణలు చేసినా అది వివిధ వర్గాల అభ్యున్నతికి చేసినవేనని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఈ నిర్ణయాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్నారని చెప్పారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో ఇవాళ (శనివారం) అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణ, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, సోమువీర్రాజు, దయాకర్ రెడ్డి, గుడిసె దేవానంద్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మీడియాతో మాట్లాడారు. ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా బూత్ లెవల్‌లో కార్యక్రమాలు చేపట్టామని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ కృషి చేశారని చెప్పారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం అందించడం అంబేద్కర్ లక్ష్యమని చెప్పారు. అదే ఆదర్శంగా బీజేపీ ప్రజల కోసం పని చేస్తోందని అన్నారు. 2014లో బీజేపీపై కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేశారని మండిపడ్డారు. నిజానికి అంబేద్కర్‌కు గౌరవించి సమున్నత స్థానం కల్పించింది బీజేపీనేనని ఉద్ఘాటించారు. ఆయనను గతంలో అవమానించి, రాజీనామా చేసేలా చేసిన చరిత్ర ఎవరిదో అందరికీ తెలుసునని చెప్పారు. భారతరత్న ఇచ్చినా, పార్లమెంటులో అంబేద్కర్ చిత్ర పటం పెట్టినా, ఐదు ప్రాంతాలను పంచ్ తీర్థ్‌గా , ఆయన నివాసాన్ని బీజేపీ అభివృద్ధి చేసిందని అన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం రాజ్యాంగం మారుస్తామని డీకే శివకుమార్ చెప్పడం సరికాదని అన్నారు. భారత రాజ్యాంగం వల్లే బీసీగా ఉన్న తాను ప్రధానిగా అయ్యానని మోదీ చెప్పారని గుర్తుచేశారు. ఈ అంశాలను ప్రజలకు వివరించేందుకు తమ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు విషయ పరిజ్ఞానం పెంచుకుని ప్రజలకు వివరించాలని దగ్గుబాటి పురంధేశ్వరి విజ్ఞప్తి చేశారు.

**అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలకు వివరిస్తాం: డీకే అరుణ**

అంబేద్కర్ జయంతి వేడుకలను ఈనెల 13వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించామని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామగ్రామాన నిర్వహిస్తామని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని తాము ప్రజలకు వివరిస్తామని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చేస్తామని కాంగ్రెస్ నేతలు అసత్యాలు ప్రచారం చేశారని మండిపడ్డారు. కానీ అంబేద్కర్‌ను, ఆయన రాజ్యాంగాన్ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌దేనని విమర్శించారు. నెహ్రూ అయితే అంబేద్కర్‌ను ఓడించడానికి చాలా కుట్రలు చేశారని ఆరోపించారు. అధికారమే లక్ష్యంగా, ఓట్ల రాజకీయం కోసం రాజ్యాంగానికి కాంగ్రెస్ సవరణలు చేసిందని డీకే అరుణ విమర్శించారు.మోదీ ప్రధానమంత్రి అయిన నాటి నుంచే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారని డీకే అరుణ చెప్పారు. మోదీ చేసిన సవరణలు దేశం హితం, ప్రజా హితం గురించే చేశారని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేసింది కాబట్టే...ప్రజలు వారికి గుణపాఠం చెప్పారని అన్నారు. దేశం అభివృద్ధి, అన్నివర్గాలు, అన్నిప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా మోదీ పాలన చేస్తున్నారని ఉద్ఘాటించారు. సమాజంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేసేలా బీజేపీ ప్రభుత్వం ఆలోచనలు చేస్తుందని తెలిపారు. బీజేపీ కార్యశాల ద్వారా పార్టీ లక్ష్యాలు, అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు వివరించేలా శిక్షణ ఇస్తామని అన్నారు. రేపు సాయంత్రం అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేసి దీపాలు పెడతామని చెప్పారు. 14వ తేదీన అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను ఏ విధంగా అవమానించి, పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. బీజేపీ ఏ విధంగా అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని డీకే అరుణ పేర్కొన్నారు.

# తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా నాగేంద్రన్



### మొదటిపేజీ తరువాయి

తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పార్టీ నేత, తిరునల్వేలి ఎమ్మెల్యే నైనార్ నాగేంద్రన్ ఎన్నికయ్యారు. చెన్నైలో నిర్వహించిన పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్‌లు ఈ మేరకు ప్రకటించారు. నాగేంద్రన్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడం వల్ల ఆయనకే ఈ పదవి ఖరారైంది. కాగా, అంతకుముందు రాష్ట్ర అధ్యక్ష పదవికి నాగేంద్రన్ పేరును కె.అన్నామలై, కేంద్రమంత్రి ఎల్.మురుగన్, కేంద్ర మాజీ మంత్రి పోన్ రాధాకృష్ణన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ ప్రతిపాదించారు. ఈ ఎన్నిక వెనక కేంద్ర మంత్రి అమిత్ షా నిర్ణయాలు కీలకంగా పనిచేసినట్లుగా తెలుస్తోంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, అన్నాడీఎంకేలు జట్టుకట్టిన వేళ ఈ పరిణామం జరిగింది.1960లో కన్యాకుమారి జిల్లా నాగర్‌కొయిల్ సమీపంలోని వడివీశ్వరంలో నాగేంద్రన్ జన్మించారు. ముందు అన్నాడీఎంకేలో కీలకంగా ఉన్న ఆయన అనంతరం బీజేపీలో చేరారు. 2020 జులై నుంచి కమలం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జయలలిత, పన్నీరుసెల్వం ప్రభుత్వాల్లో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఆయన సొంతం. ప్రభుత్వ పాలన, ప్రజలతో మేమకం, రాజకీయాల్లో వ్యూహాలపై పట్టు ఉండటం వల్ల అధిష్ఠానం ఆయన వైపు మొగ్గుచూపినట్లు విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. దీంతో పాటు అన్నాడీఎంకే, బీజేపీలను సమన్వయం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు.

**అన్నాడీఎంకే, బీజేపీ మధ్య కుదిరిన పొత్తు**

శుక్రవారం తమిళనాడులో పర్యటించిన బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పొత్తుపై కీలక ప్రకటన చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఇరు పార్టీలు నిర్ణయించినట్లు షా ప్రకటించారు. వచ్చే ఏడాది తమిళనాడులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే అధ్యక్షుడు పళనిస్వామి నేతృత్వంలో పనిచేస్తామని స్పష్టం చేశారు. కొన్ని అంశాల్లో అన్నాడీఎంకే వైఖరి భిన్నంగా ఉన్నా, చర్చల ద్వారా కనీస ఉమ్మడి ప్రణాళిక రూపొందించుకుని ముందుకెళ్తామని వెల్లడించారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము తలదూర్చబోమని చెప్పారు. అధికారం, సీట్ల పంపకాలపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ఈ నెల 14 నుంచి భూభారతి అమలు!

### మొదటిపేజీ తరువాయి



ఈ నెల 14వ తేదీ నుంచి భూభారతిని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో భూభారతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మొదట పైలట్ ప్రాజెక్టుగా భూభారతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రజల సలహాలు, సూచనలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతిని రూపొందించినట్లు చెప్పారు. ఈ పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ఈ బాధ్యతలను కలెక్టర్లకు అప్పగించనున్నట్లు తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

ఆదివారం 13 - 04 - 2025

# వీధి బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చొరవ చూపాలి



**బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 12 :** వీధి బాలల హక్కులను కాపాడడానికి ప్రభుత్వం మరింత చొరవ చూపించాలని పీపుల్స్ కలెక్టివ్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ప్రతినిధులు అనురాధ, అంబికలు అన్నారు. రెయిన్‌బో హోమ్స్ సంస్థ సహకారంతో బోలక్‌పూర్‌లోని ఎవర్ గ్రీన్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమం మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడంతో ప్రారంభమైంది. అనంతరం ప్రసంగించిన అనురాధ, అంబికలు మాట్లాడుతూ, "పేదరికం, కుటుంబాల మధ్య విభేదాలు, హింస, లైంగిక దాడులు వంటి కారణాలతో అనేకమంది పిల్లలు ఇళ్లను వదిలి వీధులపై జీవించాల్సిన పరిస్థితికి చేరుతున్నారు. వీరికి ఆశ్రయం, రక్షణ, విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక అవసరాలను అందించడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషించాలి" అని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ఆహ్వానంపై ప్రతి ఏప్రిల్ 12న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం జరుపుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. వీధి బాలల సమస్యను అర్థం చేసుకొని, వారికి గౌరవప్రదమైన జీవితం అందించే దిశగా సమాజం ఒక్కటిగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా గాంధీ ఆసుపత్రి వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వరకు బహిరంగ ర్యాలీ నిర్వహించారు. "పిల్లలందరినీ సంరక్షించాలి", "బాలల హక్కులను కాపాడాలి", "సమానత్వం అందాలి" అనే నినాదాలతో ప్రదర్శన కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిపిఓ విజయ భాస్కర్, యూనిసెఫ్ ప్రతినిధి డేవిడ్, రెయిన్ బో ఫౌండేషన్ ఇండియా జాతీయ ప్రోగ్రాం డైరెక్టర్ శ్రీలత, సిటీ డెస్క్ మేనేజర్ క్రాంతి కిరణ్, ఆశ్రిత డైరెక్టర్ నాగరాజు, ఆశ్రయ్ డైరెక్టర్ నవీన్ రాజ్, ఇతర సంస్థల ప్రతినిధులు కబీర్, నమ్రత, ఎల్లయ్య, పర్వతాలు, శివరాణి, సుజాత, సీబీసీ కోఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. వీధి బాలలుగా జీవించిన కొందరు విద్యార్థులు ఈ సందర్భంగా తమ జీవిత అనుభవాలను పంచుకుంటూ, రెయిన్ బో హోమ్స్ తమకు ఆశ్రయం కల్పించి, ఆధార్ కార్డులు, విద్య, వైద్యం వంటి సేవలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఐ(ఎంఎల్)పార్టీ కార్యాలయం పోస్టర్స్ ఆవిష్కరణ

**నర్సంపేట తెలంగాణ సేన :** ఏప్రిల్ 27,2025 చలో ములుగు,20న మహబూబాబా జిల్లా గంగపుత్ర భవనం.,,25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సదస్సు-ప్రదర్శనలను విజయవంతం చేయాలని పిలుపు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండ ను తక్షణమే నిలిపివేయాలి సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి అఖిలభారత రైతు కూలీ సంఘం"(%ూ×ఖమీ%), ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ(%ూ×ఖవీఖూ%) ల ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన ములుగు జిల్లా లో జరుగు సదస్సును జయప్రదం చేయండి. ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కా,,మొగిలి ప్రతాప్ రెడ్డి ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు,కా,,ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ దేశంలో ముఖ్యంగా మధ్యభారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం దాడులు హత్యాకాండను జరుపుతూ, నిత్యం నరమేధం సృష్టిస్తూ, రక్తాన్ని ఏరులై పారుస్తున్నది. అడవుల్లో ఉన్నటువంటి సహజ అటవీ, ఖనిజ సంపదను బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసం ప్రతిఘటిస్తున్న ఆదివాసులను హతమారుస్తున్నారు. నాడుబ్రిటిష్ సామ్రాజ్య వాదులు అటవీ సహజ సంపదను బంగారం వజ్రాలు వగైరా సంపదను కొల్లగొట్టుకొని పోతే ఈనాటి ఈ బీజేపీ ప్రభుత్వం వారి అభిమానులైన అంబానీ,ఆదాని అయిన బడా కార్పొరేట్లకు ఈ సంపదను దోచిపెడుతున్నది. ఎదురుతిరిగిన అమాయక ఆదివాసి గిరిజనులను నిత్యం ఎన్కౌంటర్ల పేరుతో చంపి వేస్తూ, వారిని నక్సలైట్లుగా ముద్ర వేస్తూ, ప్రశ్నించిన వారిని కూడా జైల్లో నింపుతూ బేస్ క్యాంపులలో కూడా బందీలుగా నిర్బంధిస్తూ, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి జాతిహననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయి. క్రూరమైన హత్యాకాండ కు తెగబడుతున్నాయి. ఆదివాసీలు జెల్,



జంగల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారు. వారు ఈ దేశ సంపదను అటవీ సహజ వనరులను కాపాడుతున్నారు. పరిశ్రమలు పర్యాటక కేంద్రాల పేరుతో అడవులను కొల్లగొడుతున్నారు. ఈ పాలకులు. కార్పొరేట్లతో మల్టీనేషన్ కంపెనీలతో కుమ్మక్కై ఆదానీ,అంబానీలతో చేతులు కలిపి దేశ మూలవాసులైన ఆదివాసీ,గిరిజనులను నిత్యం చంపుతున్నది. మణిపూర్, అస్సాం, పంజాబ్, కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో మత ఘర్షణలు రెచ్చగొట్టి అంతులేని క్రూరహింసాకాండ కొనసాగిస్తున్నదన్నారు. ఆదివాసీల పోరాటాల ఫలితంగా 1/70 చట్టం,అటవీ హక్కుల చట్టం, పెసాచట్టం, 2006 అటవీ హక్కుల చట్టం ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై రెండు వందల సంవత్సరాలుగా ఆదివాసులు ఉద్యమిస్తున్నారు. పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల తదిత రైతులపై నిర్బంధాన్ని మోపి రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చారు. కార్మికుల ఐక్యతను చీల్చి వారి శ్రమను దోచుకునేందుకు 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తెచ్చారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా దేశ ప్రజలు,యువకులు, కార్మికులు,విద్యార్థులు ఉద్యోగులు,మేధావులు పోరాడుతుంటే ఉక్కు పాదంతో అణచివేసి, ప్రశ్నించే వారిని కూడా జైల్లో బట్టి నిర్బంధిస్తున్నారు అని అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం(%ూఅఎెం%)జిల్లా కార్యవర్గ నాయకులు కామ్రేడ్స్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ ఆదివాసులకు అడవులపై పూర్తి హక్కుల ఆదివాసులకు దక్కాలని అడవుల సహజ సంపదను బలా కార్పొరేట్లకు దోచిపెట్టడాన్ని వెనక్కి తీసుకోవాలని ఆదివాసీలపై జరుపుతున్న హత్యాకాండ దమన కాండపై సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి. పెసా చట్టం 2006 ను అమలు చేయాలి. ఆదివాసీల భూమి హక్కును ,జీవించే హక్కును, కాపాడాలని అన్నారు. ఈ నెల 27వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘాలు కోరుతున్నాయి. ఈ సదస్సు కామ్రేడ్స్ సనప పొమ్మయ్య,బొర్ర ఆనంద్ %ూఅఎెం%,తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుల అధ్యక్షతన వక్తలు జస్టిస్ చంద్రకుమార్ విశ్రాంత,హైకోర్టు న్యాయమూర్తి,కా,,పి టాన్యా అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షురాలు,కా,,ఎస్. ఝాన్సీ ఎఐకెఎంకెఎస్ కో-కన్వీనర్,కా,,ప్రసాదన్న ఎఐకెఎంకెఎస్ నాయకులు,కా,,విమలక్క అరుణోదయ రాష్ట్ర కన్వీనర్,కా,,బి.భాస్కర్ ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కా,,కెమిడి ఉప్పలయ్య తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి,కా,,ఎం.ప్రతాప్ రెడ్డి ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు,కా,,ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కా,,అరెళ్ళి క్రిష్ణ ఐఎప్ టియు రాష్ట్ర అధ్యక్షులు,కా,,బానాత్ ఊక్ల ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు ఉపాన్యాసాలు వుంటాయని తెలియజేశారు ఈ సదస్సులో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కార్యక్రమాలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ప్రతాప్ రెడ్డి,కోడి సోమయ్య,ఈర్ల పైడి,ఆబర్ల రాజన్న,భూమ అశోక్,కడారి సురేష్,శివరాత్రి కుమార్,దండుగుల సంపత్,అనుముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తుల దిగుమతుల పై నియంత్రణ చేపట్టాలి

రైతులకు పెండింగ్ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి

సమస్యలను రాష్ట్ర సదస్సులో చర్చించి భవిష్యత్ పోరాటాల నిర్వహిస్తాం

ఏప్రిల్ 24 న అలేరులో పాల రైతుల రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయండి.

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 12 :** పాల ఉత్పత్తుల దిగుమతుల పై నియంత్రణ చేపట్టాలి అని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య భవన్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏప్రిల్ 24 న ఆలేరులో జరిగే పాల రైతుల రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సందర్భంగా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదేశీ దిగుమతులను నిషేధించాలని, సుంకాలను పెంచడం వల్ల దిగుమతులు తగ్గించుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో పాల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పాలను ,పాల పొడిని, పాల ఉత్పత్తులను, దిగుమతి చేసుకుంటూ దేశీయ పాల రైతులకు నష్టం కలిగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు పాడి పరిశ్రమ ద్వారా నే ఉపాధి పొందు తున్నారని తెలిపారు . రైతులకు వ్యవసాయం తరువాత రెండవ జీవన ఆధారంగా పాల ఉత్పత్తియే ప్రధానమైనది అన్నారు. ప్రకృతి వైపరీత్యాలతోవ్యవసాయం దెబ్బతిన్నప్పుడు లక్షలాది కుటుంబాలకు పాల ఆదాయమే ప్రధాన వనరుగా జీవనం సాగిస్తుంటారు అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో పాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని వివరించారు. రాష్ట్రం లో మదర్ ,విజయ , కరీంనగర్ , ముల్కనూరు డైరీలతో పాటుగా ప్రైవేటు సంస్థలు అతి తక్కువ రేట్లకు పాలు సేకరించి రైతులకు నష్టం కలిగిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. పశువుల దాణా, ధరలు పెరిగి పశు పోషణ కష్టంగా మారింది అని విజయ్ , మదర్ డైరీ ప్రతి 15 రోజుల కొకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉండగా 2,3 , మాసాలుగా బిల్లులు చెల్లించ లేకపోతున్నాయి అని తెలిపారు. గతంలో పాల రైతులతో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించిన ఫలితంగ విజయ డైరీ 3 బిల్లులు మదర్ డైరీ 1 బిల్లు చెల్లించారని తెలిపారు. 1 లీటరుకు 5 రూ ప్రోత్సాహకం రైతుల ఖాతా లలో జమ చేయాలని , పశు దాణా సబ్సిడి తో అందించాలని ,రైతులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పాల రైతుల సమస్యలపై రాష్ట్ర సదస్సులో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యా చరణ రూపొందించి పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు సమావేశ అనంతరం పాల రైతుల రాష్ట్ర సదస్సు కరపత్రమును ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ ,మంగ నర్సింహులు ,జిల్లా సహాయ కార్యదర్శి కోమటి రెడ్డి చంద్రా రెడ్డి,రైతు సంఘం నాయకులు దయ్యాల నర్సింహ, పాండాల మైసయ్య గోరె మియ్యా తది తరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత "కీ.శే. వనజీవి రామయ్య" నర్సంపేట తో విడదీయలేని అనుబంధం



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట లో సెప్టెంబర్, 2017 లో స్వచ్ఛంధ సంస్థలు, జన విజ్ఞాన వేదిక, లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి మొదటి సారిగా హాజరై ప్రభుత్వ హాస్పిటల్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఉదయశ్రీ పాఠశాల, అంబేద్కర్ సెంటర్ లలో మొక్కలు నాటారు. తర్వాత ఆగష్టు, 2019 లో వన ప్రేమి గోకా రామస్వామి పుట్టినరోజు సందర్భంగా భారీ వర్షం లో సహితం హాజరై శాంతి వనం లో వనజీవి రామయ్య దంపతులు హాజరై మొక్కలు నాటి సన్మానాలు నర్సంపేట పట్టణ ప్రజలతో పొందారు. ఈ కార్యక్రమాలలో స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు బెజ్జంకి ప్రభాకర్, గిరగాని సుదర్శన్ గౌడ్, గోకా రామస్వామి, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మహిళా సంఘాల బాధ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరాధ్య దైవం బిందేశ్వర్ ప్రసాద్ అవార్డుల ఫంక్షన్ కు రాజ్యసభ సభ్యుడు .. ఆర్ కృష్ణయ్య



**తెలంగాణ సేన న్యూస్ హైదరాబాద్ (శనివారం)12 :** రాజ్యసభ సభ్యులు బీసీ నినాదంతో ఉమ్మడి రాష్ట్రాలకు వెలుగు వెలిగించిన ఆర్ కృష్ణ ను తేదీ 13 ఏప్రిల్ 20 25 బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ ఆరాధ్య దైవం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ సమావేశానికి ఆహ్వానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్. నిజాం కాలేజ్ కి ఎదురుగా బీసి మండల్ అవార్డ్స్ ను ప్రధానం చేసే ముఖ్య కార్యక్రమం యాదవ రాజ్యాధికారం సాధన సమితి మరియు బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల్ అవార్డ్స్ ను ప్రధాన చేసే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా తెలుగు రెండు రాష్ట్రాల ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను అవార్డు ఫంక్షన్స్ కు సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంలో బేరి రామచంద్ర యాదవ్ ఆర్ కృష్ణ అన్నను ఆహ్వానిస్తూ కార్యకర్తలు అభిమానులను అవార్డ్స్ ఫంక్షన్ సమావేశం జయప్రదం చేయాలని కోరడం జరిగింది ఆర్ కృష్ణన్న కూడా హామీ ఇస్తూ నేను నా అభిమానుల తో పాటు వచ్చి విజయవంతం చేస్తానని బేరి రామచంద్ర యాదవ్ హామీ ఇవ్వడం జరిగింది.

# గుడిసెలు తొలగించి రెవెన్యూ అధికారులకు తప్పుడు సర్వేలు చెప్పి మోసం చేసిన

గుర్రపు రమాదేవి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

డిబిఆర్పి సంఘం నాయకులు డిమాండ్




**నర్సంపేట తెలంగాణ సేన :** దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి కార్యాలయంలో నర్సంపేట డిబిఆర్పి ముఖ్య కార్యకర్తల సమావేశం గణిపాక అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ముఖ్య అతిథిగా హాజరై నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్లో 111 ప్రభుత్వ భూమి 2020లో డిబిఆర్పి సంఘము నుండి సుమారు 500 మంది గుడిసెలు వేసుకుంటే ఆ భూమి మాది అంటూ గుర్రపు రమాదేవి కొంతమంది గుండాలచే మా గుడిసెలు తొలగించి ప్రభుత్వ అధికారులను తప్పు తోవ పట్టిస్తూ తప్పుడు సర్వేలు చెప్పి మోసం చేసి మాపై కేసులు పెట్టించిందని1 ఇమ్మడి బాబు 2 గంజి రాజశేఖర్ 3 గండికోట రాములు 4 రాపోలు వెంకన్న5 గండికోట సమ్మక్క 6 మొద్దు కోమల7 అల్లం రాజక్క8 పల్లె పోచమ్మ9 తెప్ప విజయ10 నాగిశెట్టి బిక్షపతి 11 బాదావత్ సక్రు 12 గణిపాక అశోక్ లా పై తప్పుడు సర్వే నంబర్లతో మాపై కేసు పెట్టిన గుర్రపు రమాదేవి బైరు భవానీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ప్రభుత్వ భూమిని కబ్జా చేసినందుకు క్రిమినల్ కేసులు పెట్టాలని మా డిబిఆర్పి సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమములో భాధవత్ సక్రు గణిపాక అశోక్ అల్లం రాజక్క మొద్దు కోమల తెప్ప విజయ గండికోట సమ్మక్క, సామంతుల మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డును ప్రారంభించిన బాసర మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జంగం రమేష్



**బాసర: తెలంగాణ సేన న్యూస్. ఏప్రిల్ 12 :** బాసర మండలకేంద్రం లోని శారద నగర్ లో పి ఎస్ తెలుగు మీడియం పాఠశాల నుండి వాజీద్ ఇంటి వరకు నూతన సిసి రోడ్ పనులను ప్రారంభించిన లిబాసర మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జంగం రమేష్ గారు ఇటీవలే %వీ+చీ=జు+ూ% పథకం క్రింద 500000? లక్షల రూపాయల నిధులను విడుదల చేయించిన ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భోస్లే నారాయణ్ రావు పటేల్ గారి ఆదేశాల మేరకు శారద నగర్ లోని సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. గ్రామస్తులు సిఎం రేవంత్ రెడ్డి గారికి మరియు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క గారికి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క గారికి మరియు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణ్ రావు పటేల్ గారి కి ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో షేక్ఇక్రమ్ మొహమ్మద్ హుజూర్, హైమద్, మాజీ వార్డ్ సభ్యులు మహమ్మద్ ఫరూక్, , సయ్యద్ అమీర్,ఫహేద్ హుజుర్ మొహ్మద్ ఫకీర్ హైమద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం



**బాసర: ఏప్రిల్12: తెలంగాణసేన న్యూస్ :** మండల కేంద్రమైన బాసరలోని విద్యావనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి జి. మైసాజి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025 -26 విద్యా సంవత్సరానికి స్వయం సహాయక బృందం ద్వారా పాఠశాల యూనిఫామ్ కుట్టించడం, పాఠశాలలో బోధన తదితర విషయాలపై చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మౌలిక వస్తువులపై సైతం ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ నర్సారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసయ్య, ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐకెపి సిబ్బంది గంగారెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది స్వాతి, సిఆర్పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకుల పాఠశాలకు రూ 25 వేలు విలువైన ఫర్నిచర్ ను అందజేసిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 12 :** మహాత్మ జ్యోతి బా పూలే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలకు రోటరీ క్లబ్ సభ్యుల సహకారంతో రూ. 25,000 విలువైన 50 ప్లాస్టిక్ చైర్ ల ను గ్రంథాలయం కు అందజేసిన క్లబ్ అధ్యక్షులు ఎండి అనీఫ్ మేమన్, మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, క్లబ్ డైరెక్టర్ కపిల్ యాదగిరి సోదర క్లబ్... రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో లైబ్రరీకి అందజేసిన పోటీ పరీక్షలకు బుక్స్ కీ జతగా విద్యార్థులు కూర్చుని పఠించుటకు అనుకూలమైన కుర్చీలను అందజేయడమైనది తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న మాట్లాడుతూ... రోటరీ క్లబ్ ద్వారా సామాజిక స్పృహతో ఇంత మంచి కార్యక్రమమును చేపట్టినందుకు ధన్యవాదములు తెలియజేశారు. పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన.

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**తెలంగాణ సేన న్యూస్ మెదక్ జిల్లా (శనివారం) 12 :** రేగోడ్ మండలం లో..హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. పూజ అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలందరికీ హనుమంతుడి అనుగ్రహం లభిం చాలి. హనుమంతుని దయతో ప్రతి ఒక్కరి జీవితాలు విజ్ఞానంతో నిండి ఉండాలి. ప్రతి ఒక్కరిలో భక్తి భావం ఉండాలి. హనుమంతుడి కృప ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. మాజీ ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు వార్డు మెంబర్ లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి క్షేత్రంలో హనుమాన్ విజయోత్సవంతో పులకించింది



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 12 :** భువనగిరి లోని స్వర్ణ గిరి క్షేత్రంలో హనుమాన్ విజయోత్సవం కార్యక్రమం కన్నుల పండగ నిర్వహించారు. భక్త జనాన్ని పులకింప జేసింది. ఉదయం 9 గంటలకు క్షేత్రపాలకుడైన కార్యసిద్ధి హనుమాన్ సన్నిధి లో విశేష నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం 27 అడుగుల కార్యసిద్ధి మూల విరాట్ మూర్తి మహా క్షీరాభిషేకం లక్ష తమలపాకులతో అర్చన నిర్వహించారు. అనంతరం మన్య సూక్తి హోమం నిర్వహించారు. శనివారం ఉదయం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అష్టలక్ష్మి మండపంలో పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి పంచామృతములు పసుపు సుగంధ ద్రవ్యాలతో వేద మంత్రోచ్ఛరణముల తో వసంత సేవ శోభయ మానంగా నిర్వహించారు.

# అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** నల్లబెల్లి మండలం శనిగరం, ఆర్వయ పల్లి,కన్నారావుపేట గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ గారు మాట్లాడుతూ టి ఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈనెల 27 తేదీన ఎలుక తుర్తి దగ్గర నిర్వహిం చబోయే భారీ బహిరంగ సభకు నల్లబెల్లి మండలం నుండి లిలినర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలోహాజరై రజతోత్సవ సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి గారు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ గారు, మాజీ జెడ్పిటిసి బానోతు హరినాథ్ సింగ్ గారు,మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్తా గారు ,క్లస్టర్ బాధ్యులు ఇంగ్లీ శివాజీ గారు, పాక్స్ వైస్ చైర్మన్ తక్కలపల్లి మోహన్ రావు గారు, పాక్స్ డైరెక్టర్ మంద రాజిరెడ్డి గారు,మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం యాదవ్ గారు ,తిప్పని రవీందర్ గారు, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గారు ,భూక్య బాలరాజు గారు ,మాడిశెట్టి రవి గారు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు, పార్టీ ముఖ్య నాయకులు ఈ సమావేశంల్లో పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 13 - 04 - 2025

# వైరస్‌ను మించిన వైరల్

విశ్వ మహమ్మారిగా మారిన కరోనా సృష్టించిన బీభత్సం ఇంతా అంతా కాదు. 70 కోట్ల పైచిలుకు మంది వైరస్ బారిన పడితే అందులో ఏడు లక్షల మంది కన్నా ఎక్కువే ప్రాణాలు విడిచారు. సకల వ్యవస్థలు స్తంభించిపోయాయి. అంతటి ఘోరకలి చూసి ఉండటం వల్ల ఇప్పుడు ఏ చిన్న వైరస్ చిటుక్కుమన్నా ప్రపంచం ఉలిక్కి పడుతున్నది. తాజాగా చైనాలో బయటపడిన హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమో వైరస్) కలకలం సృష్టిస్తున్నది. కరోనా భయావహ జ్ఞాపకాల నీడలో ఈ సరికొత్త వైరస్ కొంత బెదురు కలిగించడంలో ఆశ్చర్యం లేదు. కరోనా లాగే ఇదీ చైనాలో పుట్టడం, సోషల్ మీడియా ఊదరగొట్టడం ప్రస్తుత కలకలానికి కొంత కారణమని చెప్పక తప్పదు. గతవారం రోజులుగా మీడియాలో హెచ్ఎంపీవీ గురించిన కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. వైరస్ కన్నా వైరల్ అవుతున్న ప్రచారం ప్రమాదకరం. కరోనా పిల్లలకు ఎక్కువగా సోకకపోవడం, ప్రస్తుత వైరస్ పిల్లల్లోనే ముఖ్యంగా కనిపిస్తుండటం వంటి కారణాలు భయాలకు దారితీస్తున్నాయి. ఇప్పటివరకు పది లోపు కేసులు, అదీ గుజరాత్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోనే నమోదయ్యాయి. చైనాలో వ్యాపించింది నిగూఢమైన, లేదా సరికొత్త వైరస్ అనే కథనాలు విరివిగా వచ్చాయి. కానీ, ఇవేవీ నిజాలు కావని వెల్లడైంది. ఏటా శీతాకాలంలో శ్వాసకోశ వైరస్‌లు కొత్త రూపంలో బయటపడటం జరుగుతూనే ఉంటుంది. హెచ్ఎంపీవీ కూడా అంతేనని తెలియవస్తున్నది. ఎలక్ట్రానిక్ మీడియాలో ఈ వైరస్‌ను కొవిడ్‌తో పోల్చి చూపడం జరుగుతున్నది. ఒక చానెల్ అయితే ఏకంగా మరో మహమ్మారి అంటూ చాటింపు వేస్తున్నది. ఇదంతా సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరుతుండటం వల్ల అనవసరమైన ఆందోళనకు దారితీస్తున్నది. కొవిడ్‌కు, ప్రస్తుత వైరస్‌కు మధ్య మౌలిక తేడా ఏమిటో ప్రజలు తెలుసుకుంటే ఈ పరిస్థితి ఉండనే ఉండదు. కొవిడ్ మూలాలు ఇప్పటికీ తెలియవు. అది నిజంగా కొత్త వైరస్. కాగా హెచ్ఎంపీవీ తెలిసిన మూలాల నుంచి వచ్చిందే. పైగా అది ఆర్ఎన్ఏతో తయారైనది కాగా ప్రస్తుత వైరస్ డీఎన్ఏతో తయారైంది. అంతేకాదు, 2001 నుంచి ఈ వైరస్ వైద్య ప్రపంచానికి తెలిసిందేనని గూగుల్ సెర్చ్ చేసినా తెలిసిపోతుంది. కొత్త వైరస్ పూర్తిగా ఒకటి కంటే ఎక్కువ దేశాల్లో వ్యాపిస్తేనే దాన్ని పాండెమిక్ లేదా మహమ్మారి అంటారు. చైనాలో పెద్ద ఎత్తున శ్వాసకోశ వ్యాధులు పెరిగినట్టు తనకు ఎలాంటి సమాచారం అందలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించడం గమనార్హం. గత ఏడాది కన్నా ఈ ఏడాది కేసులు తక్కువగా ఉన్నట్టు చైనా వ్యాధుల నియంత్రణ, నివారణ విభాగం పేర్కొనడం ఆలోచించాల్సిన విషయం. మరోవైపు సరికొత్తదీ అని ప్రచారం చేస్తున్న వైరస్ గురించి అంతర్జాతీయ మీడియా పెద్దగా పట్టించుకోవడం లేదనేది గుర్తించాలి. హెచ్ఎంపీవీ గురించి భయపడిపోయి బెంగటిల్లడం కన్నా తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరని వైద్య ప్రపంచం అంటున్నది. చికిత్స కంటే నివారణే ప్రధానమనేది తెలిసిందే. ఏ వైరస్ అయినా వ్యాపించే మార్గం ఒకటే. కరోనా పుణ్యమా అని జాగ్రత్తలూ తెలిసినవే. అవి సామాన్యమాన రీతిలో పాటించినా హెచ్ఎంపీవీ కాదు కదా, ఆ మాటకు వస్తే ఏ వైరస్ కూడా దరిచేరదు. ఈ లోగా సోషల్ మీడియా బెదరగొట్టకుండా ఉంటే చాలు.

# కొత్త నిర్ణయాలు .. కొనసాగిద్దాం ఇలా



నూతన సంవత్సరంలో అడుగు పెట్టేశారు.. హ్యాపీ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ సందడి చేసే ఉంటారు.. బంధువులకు, స్నేహితులకు అందరికీ న్యూ ఇయర్ విషెస్ చెప్పే ఉంటారు..పనిలో పనిగా అది చేద్దాం, ఇది చేద్దాంఅని బోలెడు నిర్ణయాలు తీసుకొనే ఉంటారు. ఎప్పుడైనా ఆలోచించారా?..ఏటా జనవరిలో తీసుకునే నిర్ణయాలు ఎంతవరకు కొనసాగిస్తున్నామో అని. పోయిన ఏడాది తీసుకున్న నిర్ణయాలు ఎంతవరకు అమలు చేశారో.. ఓసారి గుర్తుతెచ్చుకోండి. చాలావరకు మధ్యలోనే వదిలేసి ఉంటారు కదా. మీరే కాదు.. ప్రపంచంలో 92 శాతం మంది ఇదే బాపతు. 2024 జనవరిలో 18 నుంచి 29 ఏళ్ల మధ్య వారు 49 శాతం, 30 నుంచి 49 ఏళ్ల మధ్య వారు 31 శాతం, 50 ఏళ్లు పైబడిన వారు 21 శాతం కొత్త నిర్ణయాలు తీసుకున్నారట. అందులో 43 శాతం మంది ఫిబ్రవరి నెలలో, 46 శాతం మంది ఆరు నెలల్లో తీసుకున్న నిర్ణయాలను గాలికి వదిలేశారట. కేవలం 8 శాతం మంది మాత్రమే ఏడాది చివరి వరకు వారు తీసుకున్న నిర్ణయాలను కొనసాగించారట. సో.. న్యూ ఇయర్‌లోకి అడుగు పెట్టగానే నిర్ణయాలు తీసుకోవడం, వాటిని మధ్యలోనే వదిలేయటం ఓ రివాజు అన్నమాట.

### ఎందుకు అలా?

నూతన సంవత్సరం మొదట్లో ఎంతో ఉత్సాహంతో, నిబద్ధతతో తీసుకున్న నిర్ణయాలను మధ్యలోనే ఎందుకు వదిలేస్తున్నామని ఎప్పుడైనా ఆలోచించారా?.. సైకాలజిస్టులు జానెట్ పాలవి, పీటర్ హెరమన్‌లు ఈ విషయంపై ఆలోచించారు. నిర్ణయాలను ఇలా మధ్యలోనే వదిలేయడానికి నాలుగు కారణాలు ఉన్నాయని వారి అధ్యయనంలో తెలిసింది.

ఎవరైనా సరే తమ అలవాట్లు వ్యవస్థలో పెనుమార్పులు తీసుకురాగలవని నమ్ముతారు, ఆ మార్పులు కంటికి కనిపించక వాటిని వదిలేస్తారు.

వారు కోరుకున్న మార్పు రావడానికి ఎంతో సమయం పట్టదు అని, చాలా కొద్ది రోజుల్లోనే తాము అనుకున్న సాధిస్తామని భ్రమ పడతారు.

తమ అలవాట్లు, ప్రవర్తనను మార్చుకోవడానికి కావలసిన శక్తి వారికి లేకపోయినా, ఆ విల్‌పవర్ తమకు ఉందని అపోహ పడతారు.

కొత్త అలవాట్లతో, ప్రవర్తనలో మార్పులతో జీవితంలో అద్భుతాలు జరుగుతాయని ఆశ పడతారు. అలా జరగకపోవడంతో నిరాశ పడతారు.

ఈ నాలుగు రకాల అవాస్తవ ఆలోచనలు, అంచనాల కారణంగానే కొత్త ఏడాది సందర్భంగా తీసుకునే నిర్ణయాలను మధ్యలోనే వదిలేస్తారు.

### కొనసాగించడం ఎలా?

ఇదంతా తెలుసుకొని అసలు అమలు చేయలేనప్పుడు నిర్ణయాలు తీసుకోవడం ఎందుకు అని వెనకడుగు వేయాల్సిన అవసరం లేదు. కొద్దిపాటి జాగ్రత్తలు, చిన్నచిన్న మార్పులతో నూతన సంవత్సర నిర్ణయాలను కొనసాగించవచ్చని మానసిక నిపుణులు చెప్తున్నారు.

### ఓ మంత్రం అనుకోండి..

నూతన సంవత్సరంలో అది చేద్దాం.. ఇది చేద్దాం, ఇది మార్చేద్దాం.. అది మార్చేద్దాం అనుకోకుండా మీరు ఆచరించాల్సిన ఒక పదాన్ని తీసుకోండి, దాన్నే మంత్రంగా భావించండి. ఈ ఏడాదిలో కోపాన్ని తగ్గించుకుందాం.. రోజు వ్యాయామం చేద్దాం.. అందరితో స్నేహంగా ఉందాం.. ఇలా అన్నమాట. వందలు వద్దు.. ఒక్కటి మాత్రమే తీసుకోండి. దానికి ఎటువంటి టార్గెట్స్ పెట్టుకోవద్దు. ఏదైతే మంత్రంగా భావించారో దాన్ని ఏడాదంతా కొనసాగించడానికి ప్రయత్నించండి. మంత్రాలకు చింతకాయలు రాలుతాయా.. అనుకోవాల్సిన అవసరం లేదు, సత్ఫలితాలను మీరే చూస్తారు.

### ఏం వద్దనుకుంటున్నారో లిస్ట్ రాయండి..

సాధారణంగా కొత్త సంవత్సరంలో అడుగు పెట్టగానే అందరూ చేసే పని ఏంటంటే.. అది చేసేద్దాం ఇది చేసేద్దాం అని అనుకోవడం. అలా కాకుండా ఏం చేయకూడదని భావిస్తున్నారో నిర్ణయించుకోండి. డబ్బులు దుబారా చేయకూడదు.. ఆఫీస్‌కి లేటుగా వెళ్లకూడదు.. స్నేహితులు, బంధువులతో గొడవలు పెట్టుకోకూడదు.. ఇలా అన్నమాట. ఏం చేద్దాం అనే దానికంటే ఏం చేయకూడదు అనేది బాగా పనిచేస్తుందని నిపుణుల మాట.

### నెలకో లక్ష్యం రాసుకోండి..

ఇలా చేయాలి.. అలా చేయాలి అనుకోవడం కంటే ఏ నెలలో ఏం చేయాలో రాసి పెట్టుకుంటే అనుకున్నది సాధించవచ్చు. జనవరి నెల అంతా తక్కువగా మాట్లాడాలి.. ఫిబ్రవరి అంతా ధ్యానం చేయాలి.. మార్చి నెల అంతా ఎమోషన్స్ కంట్రోల్లో ఉంచుకోవాలి.. ఇలా 12 నెలలకు 12 లక్ష్యాలు నిర్దేశించుకోండి. నెలలో 30 రోజులు దాన్ని పాటించడానికి ప్రయత్నించండి.

### చిన్ని చిన్ని ఆశ..

చాలాసార్లు చేసే పొరపాటు ఏంటంటే పెద్ద పెద్ద లక్ష్యాలను పెట్టుకోవడం, వాటిని సాధించలేక చతికిలబడటం. అందుకే మీరు సాధించాలనుకున్న లక్ష్యానికి చేరుకోవడానికి దోహదపడే చిన్న చిన్న లక్ష్యాలను ఎంచుకోండి. ఒక్కో చిన్న లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళిక రూపొందించండి. చిన్న లక్ష్యాలను సాధించినప్పుడు మీలో డోపమైన్ రిలీజ్ అయి ముందున్న లక్ష్యాలను సాధించడానికి మిమ్మల్ని ప్రోత్సహిస్తుంది. ఇదండీ కొత్త సంవత్సరం నిర్ణయాలను కొనసాగించే విధానం. ఇవన్నీ ఏదో గాలి మాటలు కాదు, పరిశోధనలను ఆధారంగా చేసుకొని రూపొందించిన పద్ధతులు. వీటిని అవగాహన చేసుకోండి.. నూతన సంవత్సరంలో మీ లక్ష్యాలను సాధించండి.. విష్ యు ఆల్ ద బెస్ట్.

### 21-90 రూల్

ఏదైనా కొత్తగా అలవాటు కావాలంటే కనీసం 21 రోజులు పడుతుంది. ఆ అలవాటు జీవనశైలిలో భాగం కావాలంటే 90 రోజులు పడుతుంది. అంతవరకు కొత్త అలవాటును కొనసాగించాలి. అలా కాకుండా రెండో మూడో వారాలు చూసి ఏ మార్పూ లేదని మధ్యలోనే వదిలేయకూడదు. ఇది చాలామంది చేసే పొరపాటు. నూతన సంవత్సర నిర్ణయాలను ఫిబ్రవరి నాటికి వదిలేయడానికి కారణం ఇదే.

# ఇదే మంచి కాలం.. భారతావనిని చుట్టేసొద్దాం!



విభిన్నమైన భౌగోళిక ప్రాంతాలు, వాతావరణ మండలాలు, సంస్కృతులు, ఆహార విధానాలతో భారతదేశం వైవిధ్యభరితంగా ఉంటుంది. అసలు మన భూగ్రహానికి మన దేశం ఓ నఖలుగా సగర్వంగా చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో 2025 ఏడాదిలో కొత్తగా మన భారతావనిని సందర్శించండి. మనదేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వర్షాలు కురుస్తాయి. మార్చి చివరి నుంచి మే వరకు ఎండలు మండుతుంటాయి. కాబట్టి అక్టోబర్ నుంచి మార్చి మధ్య కాలం భారతదేశంలో ఏ ప్రాంతాన్ని సందర్శించడానికైనా అత్యుత్తమమైన సమయం. హిమాలయాల్లో వేసవి విడుదులను సందర్శించడానికి ఏప్రిల్ నుంచి జూన్ నెల తొలివారం వరకు మంచి సమయం.

### బొంబాయి-గోవా

ఈ రెండు ప్రాంతాలను ప్లాన్ చేసుకుంటే పండర్‌పుర్, తుల్జాపుర్, షిర్డీ, నాసిక్ లాంటి పుణ్యక్షేత్రాలతోపాటు మహారాష్ట్రుల కోటలు, అరేబియా సముద్రం అందాలు, గోవాలో పోర్చుగీసుల సాంస్కృతిక ఆనవాళ్లు, బొంబాయిలో బ్రిటిష్ కాలపు నిర్మాణాలను చూడొచ్చు.

### ఢిల్లీ-రాజస్థాన్

ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాలను కలిపి ప్లాన్ చేసుకుంటే మంచిది. ఒకేసారి దేశ రాజధానితోపాటు, రాజస్థాన్‌లోని కోటలు, ఆగ్రాలోని తాజ్‌మహల్, మథుర, బృందావనంలో కృష్ణ పరమాత్ముడి మధురస్మృతులను నింపుకొని రావచ్చు.

### గుజరాత్‌జి

సోమనాథ్ జ్యోతిర్లింగం, ద్వారక శ్రీకృష్ణ మందిరం, మహాత్మాగాంధీ పుట్టిన పోర్‌బందర్‌తోపాటు రాజధాని గాంధీనగర్, అహ్మద్‌నగర్, కచ్ ఉప్పు నేలలు, గిర్ సింహాల అడవి దర్శనీయ ప్రదేశాలు.

### కర్ణాటక-కేరళ

బెంగళూరు, మైసూరు నగరాలు, కావేరీ నదితోపాటు కేరళలో పశ్చిమ కనుమల అందాలు, అరేబియా సముద్ర బీచ్‌లు, అనంతపద్మనాభ స్వామి దేవాలయం తదితరాలు, సముద్రపు కాల్వల్లో పడవ ప్రయాణాలు జీవితకాలపు జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి.

### తమిళనాడుజి

మిగిలిన దేశానికి భిన్నంగా తమిళనాడులో అక్టోబర్ డిసెంబర్ మధ్యలో వర్షాలు, తుపానులు వస్తాయి. మిగిలిన సమయంలో ఎప్పుడైనా ఈ రాష్ట్రాన్ని చుట్టేసిరావచ్చు. మహాబలిపురం, కంచి, తంజావూరు, మదురై, కన్యాకుమారి, ఊటీ ఇక్కడి ప్రసిద్ధ స్థలాలు.

### ఉత్తరప్రదేశ్-బిహార్

అయోధ్య, ప్రయాగ త్రివేణి సంగమం, కాశీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని తీర్థయాత్ర స్థలాలు. బిహార్‌లో బుద్ధ భగవానుడు జ్ఞానోదయం పొందిన గయ, ఆయన జీవితంతో ముడిపడిన రాజ్‌గిర్, నలంద తదితర ప్రదేశాలు దర్శనీయాలు.

### ఒడిశా-పశ్చిమబెంగాల్


ఒడిశా రాజధాని భువనేశ్వర్ దేవాలయాల నగరంగా ప్రసిద్ధి చెందింది. దగ్గర్లోనే పూరీ జగన్నాథ దేవాలయం, కోణార్క్ సూర్యదేవాలయం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయి. బెంగాల్‌లో రాజధాని కోల్‌కతా నగరంతోపాటు శాంతినికేతన్, డార్జిలింగ్ చూడదగ్గ ప్రదేశాలు. హిమాలయాల ఒడిలో

ఒదిగిపోయిన సిక్కిం రాష్ట్రం డార్జిలింగ్‌కు దగ్గరే.

### ఈశాన్య భారతదేశం

అసోంతో కలుపుకొని ఏడు రాష్ట్రాలు భాగంగా ఉండే ఈశాన్య దేశంలో కామాఖ్య దేవాలయం, బ్రహ్మపుత్ర నదిలో మజూలీ ద్వీపం, అరుణాచల్‌లో తవాంగ్‌లోయ మొదలైనవి చూడదగ్గ ప్రదేశాలు. ఢిల్లీతోపాటు చూడాలనుకుంటే పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, కశ్మీర్, లఢఖ్ ప్రాంతాలను కూడా పర్యాటక జాబితాలో చేర్చుకోవచ్చు. కేదార్‌నాథ్, బదరీనాథ్, గంగోత్రి, హరిద్వార్ తదితర ప్రదేశాలతో అలరారే దేవభూమి ఉత్తరాఖండ్ కూడా ఢిల్లీ ద్వారా వెళ్లగలిగే పర్యాటకుల స్వర్గధామమే.

# క్రాంతి వర్సెస్ కాంతి



రాత్రి తొమ్మిది కావొస్తున్నది. ఏదో కేసు ఫైల్ చూస్తున్నాడు ఇన్‌స్పెక్టర్ రుద్ర. ఇంతలో మొబైల్ మోగింది. 'సార్.. ఓఆర్ఆర్ మీద ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడు. మీరు త్వరగా రండి'.. ఫోన్‌లో అటునుంచి ఎవరో కంగారుపడుతూ చెప్పాడు. వివరాలు తీసుకొన్న రుద్ర సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకొన్నాడు. మృతుడి వయసు 20 ఏండ్లకు అటూ ఇటూగా ఉంటుంది. శరీరాన్ని ఏదో జంతువు రక్కిన గుర్తులు కూడా ఉన్నాయి. 'ఫోన్ చేసింది మీరేనా?' ఎదురుగా ఉన్న వ్యక్తిని ప్రశ్నించాడు రుద్ర. 'అవును సార్. నేనే మీకు ఫోన్ చేశా' సమాధానమిచ్చాడు అతను. 'మీ పేరు? ఈ టైమ్‌లో మీరు ఇక్కడేం చేస్తున్నారు? ఓఆర్ఆర్‌పై ఎందుకు ఆగినట్టు?' సూటిగా ప్రశ్నించాడు రుద్ర. 'సార్.. నా పేరు క్రాంతి. నేను కొత్తగా కొన్న నా ఎలక్ట్రిక్ కారులో వెళ్తున్నా. బ్యాటరీ డౌన్ కావడంతో కారు ఆగిపోయింది. చార్జింగ్ స్టేషన్లు కూడా దగ్గర్లో ఎక్కడా కనిపించలేదు. ఇంతలో ఎదురుగా రోడ్డు మీద జంతువు దేన్నో రక్కుతున్న శబ్దం వినిపించింది. ఏంటా అని కారు హెడ్‌లైట్లు ఆన్‌చేసి చూశా. ఎదురుగా శవం కనిపించింది. వెంటనే మీకు ఫోన్ చేశా' ఆందోళనతో క్రాంతి చెప్తూ పోయాడు. సరేనన్న రుద్ర.. క్రాంతి ఫోన్ నంబర్, ఇతర వివరాలు తీసుకొన్నాడు. ఇంతలో..'సార్.. ఇదేదో యాక్సిడెంట్ కేసులా కనిపిస్తుంది. పాపం కుర్రాడిది చిన్నవయసే' అంటూ బాధపడ్డాడు హెడ్‌కానిస్టేబుల్ రామస్వామి. 'అవును బాబాయ్. చిన్నవయసే. కానీ, ఇది యాక్సిడెంట్ కేసులా కనిపించట్లేదు. నిజంగా యాక్సిడెంట్ జరిగితే ఓఆర్ఆర్ మీద వాహనాలు వచ్చే స్పీడ్‌కు డెడ్‌బాడీ పరిస్థితి ఇంకోలా ఉండేది. అయితే ఈ కుర్రాడి శరీరం మీద ఏ కుక్కనో, నక్కనో రక్కినట్టు కొన్ని గుర్తులు ఉన్నాయి తప్ప మరేం గాయాలు కనిపించట్లేదు. ఏదేమైనా, ఫోరెన్సిక్ రిపోర్ట్ వచ్చాక గానీ మరిన్ని విషయాలు తెలియవు' అన్నాడు రుద్ర. అవునన్నట్టు తలూపాడు రామస్వామి. 'సార్.. నాకు లేట్ అవుతుంది. నేను వెళ్లొచ్చా?' క్రాంతి అడిగాడు. 'బ్యాటరీ డౌన్ అయ్యి కారు చెడిపోయింది అన్నారుగా. ఎలా వెళ్తారు?' ప్రశ్నించాడు రుద్ర. 'ఏదైనా క్యాబ్ బుక్ చేసుకొని వెళ్తా' సమాధానమిచ్చాడు క్రాంతి. 'మరి కారు?' మళ్లీ ప్రశ్నించాడు రుద్ర. 'రేపు వచ్చి కారు తీసుకుపోతాను సార్' మళ్లీ బదులిచ్చాడు క్రాంతి. 'హత్య గురించి ఇంతరాత్రి పూట మాకు విలువైన సమాచారం ఇచ్చారు. మిమ్మల్ని ఒక్కరినే అలా ఎలా పంపిస్తాం? మరేంపర్లేదు. మిమ్మల్ని మా కానిస్టేబుల్స్ ఇంటి దగ్గర విడిచిపెడతార'ని రుద్ర క్రాంతికి చెప్పాడు. ఫోరెన్సిక్ రిపోర్ట్ రాకముందే, ఆ కుర్రాడిది హత్య అని రుద్ర ఎలా కనిపెట్టాడని రామస్వామిసహా మిగతా కానిస్టేబుల్స్ అందరూ ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇంతలో 'నేను ఒంటరిగానే వెళ్తా సార్. పోలీసుల సాయం ఏమీ వద్దు' అంటూ కాస్త భయపడుతూ క్రాంతి అన్నాడు. 'ఎందుకు వద్దు?' గద్దించాడు రుద్ర. 'మాది పద్ధతిగల ఫ్యామిలీ సార్.. ఇంటికి పోలీసులు వస్తే, మా అమ్మానాన్న తట్టుకోలేరు' అన్నాడు క్రాంతి. 'మరి అంత పద్ధతిగల ఫ్యామిలీ నుంచి వచ్చిన నువ్వు.. ఈ కుర్రాడిని ఎందుకు చంపావ్?' బాంబు పేల్చాడు రుద్ర. ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణం. 'సార్.. ఏం మాట్లాడుతున్నారు? యాక్సిడెంట్‌కు సంబంధించిన ఇన్ఫర్మేషన్ ఇవ్వడం కూడా తప్పేనా? అదే తప్పయితే ఇకపై ఎవరూ ఎవరికీ ఏ సాయం చేయరు. మానవత్వమే మంటగలిసిపోతుంది' అంటూ ఏడ్చినంత పని చేశాడు క్రాంతి. 'డియర్ క్రాంతి. ఈ సెంటిమెంటల్ డైలాగ్స్ ఇక ఆపడం నీకే బెటర్. ఈ హత్య నువ్వే చేశావని ఇప్పటికిప్పుడు నేను రుజువు చేయగలను. మర్యాదగా నువ్వే నిజం చెప్తే అది నీకే మంచిది' స్పష్టంగా అన్నాడు రుద్ర. కాస్త ఆలోచించాక.. ఏం పాలుపోని క్రాంతి.. ఆ హత్య తానే చేశానని ఒప్పేసుకొన్నాడు. అయితే ఆ కుర్రాడికి తనకు ఎలాంటి సంబంధంలేదని, తాను ఈ హత్య కావాలని చేయలేదని ఓ షాకింగ్ విషయం కూడా చెప్పాడు. అది విన్న రుద్ర అండ్ టీమ్‌కు ముచ్చెమటలు పట్టాయి. ఆ విషయం పక్కనబెడితే, క్రాంతినే ఆ కుర్రాడిని హత్య చేశాడని రుద్ర ఎలా కనిపెట్టాడు? ఓఆర్ఆర్‌పై పడివున్న కుర్రాడిని తానే హత్య చేశానని ఎట్టకేలకు ఒప్పుకొన్న క్రాంతి.. ఆ కుర్రాడికి తనకు ఎలాంటి సంబంధంలేదని, తాను ఈ హత్య కావాలని చేయలేదని చెప్పాడు. దీంతో మరెందుకు ఈ హత్య చేశావని ఇన్‌స్పెక్టర్ రుద్ర గద్దించాడు. దీనికి క్రాంతి స్పందిస్తూ.. 'సార్.. గత కొన్ని రోజులుగా నన్ను ఓ చీకటి శక్తి వెంటాడుతుంది. అది చెప్తేనే నేను ఈ అబ్బాయి మీదకు ఆ వాయువును వదిలా' అంటూ క్రాంతి చెప్తూ పోయాడు. ఆ మాటలు విన్న రుద్ర, హెడ్ కానిస్టేబుల్ రామస్వామి ఒకరి ముఖాలు ఒకరు చూసుకొన్నారు. 'ఏం బాబూ.. మేం మీకు ఎలా కనిపిస్తున్నాం? లాఠీకి పని చెప్పించేలా ఉన్నావే..' అంటూ కాస్త కరువుగా అంటున్న రామస్వామిని వారించిన రుద్ర.. క్రాంతిని స్టేషన్‌కు తీసుకురమ్మని పురమాయించాడు. మరుసటి రోజు.. 'మిస్టర్ క్రాంతి. హత్య చేశానని ఒప్పేసుకొన్నావ్. అంతవరకూ ఓకే. అయితే, అసలు కారణం ఏమిటన్నది మాత్రం చెప్పకుండా ఏదేదో మాట్లాడుతున్నావ్. ఇది నీకు మంచిదికాదు' అంటూ గంభీరంగా అన్నాడు రుద్ర. 'సార్.. హత్య నేనే చేశా. అయితే, నాకు తెలియకుండానే అది జరిగిపోయింది. అసలు ఆ అబ్బాయి ఎవరో కూడా నాకు తెలియదు' క్రాంతి నిశ్చయంగా చెప్పాడు. 'తెలియని అబ్బాయిని ఎందుకు చంపావ్?' ప్రశ్నించాడు రుద్ర. 'చెప్పాను కదా సార్.. ఓ చీకటి శక్తి చెప్తేనే చేశా' మళ్లీ అదే చెప్పాడు క్రాంతి. దీంతో క్రాంతి అబద్ధమైనా చెప్తుండాలి లేదా మతి స్థిమితంగానైనా లేకుండా ఉండాలి అని రుద్ర మనసులో అనుకొంటూ ఉండగా కుర్రాడి పోస్ట్‌మార్టం రిపోర్ట్ వచ్చింది.

**సమాధానం :** క్రైమ్ స్పాట్‌కు వచ్చీరాగానే 'ఈ టైమ్‌లో ఓఆర్ఆర్‌పై ఏం చేస్తున్నారం'టూ క్రాంతిని రుద్ర ప్రశ్నించాడు. దానికి తాను ఓఆర్ఆర్ మీదుగా కారులో వెళ్తుండగా బ్యాటరీ డౌన్ కావడంతో కారు ఆగిపోయిందని క్రాంతి బదులిచ్చాడు. ఇంతలో ఎదురుగా రోడ్డు మీద జంతువు దేన్నో రక్కుతున్న శబ్దం వినిపించి కారు హెడ్‌లైట్లు ఆన్‌చేసి శవాన్ని చూసినట్టు చెప్పాడు. నిజానికి కారు బ్యాటరీ డౌన్ అయ్యాక, హెడ్‌లైట్లు కూడా ఆన్ కావు. ఈ చిన్న లాజిక్‌నే రుద్ర కనిపెట్టాడు. పక్కనే ఉన్న టోల్‌ప్లాజా నుంచి కారు దాటడం సీసీటీవీలో రికార్డు కావడంతో భవిష్యత్తులో ఈ హత్య తనమీదకు వస్తుందని భావించిన క్రాంతి.. తాను తప్పించుకోవడానికి ఏమీ తెలియనట్టు తానే పోలీసులకు సమాచారమిచ్చాడు. అయితే, కారు బ్యాటరీ డౌన్ అయిందని అబద్ధం చెప్పి దొరికిపోయాడు. కాగా.. క్రాంతి ఈ హత్యను ఎందుకు చేశాడు? ఒక్క గాయం కనిపించకుండా కుర్రాడిని ఎలా చంపాడు? దీని వెనుక కారణమేంటన్న విషయాలపై రుద్ర టీమ్ దర్యాప్తు మొదలుపెట్టింది.

# శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంనూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం


## ఆలయ పాలకమండలి చైర్మన్ గా తలాటి రమేష్ నేత





ఏప్రిల్ 12: మహేశ్వరం నియోజకవర్గ ఆర్కేపురం డివిజన్ లో ఎంతో ప్రసిద్ధిగాంచినటువంటి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నూతన కార్యవర్గం (పాలకమండలి) ప్రమాణ స్వీకారం చేసింది. శనివారం దేవాలయ సముదాయంలో ఎంతో అట్టహాసంగా నిర్వహించిన పాలకమండలి ప్రమాణస్వీకారం మహోత్సవానికి కాంగ్రెస్ నేతలు దేప భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డిలతో కలిసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తాలు హాజరయ్యారు. నూతన పాలకమండలి చైర్మన్ గా తలాటి రమేష్ నేత, డైరెక్టర్లుగా బి.మహేందర్, ఎస్.దుర్గా ప్రసాద్, కే.శ్యాంసుందర్రావు, ఏ.సాయికుమార్, ఎం.శ్రీనివాస్ గుప్తా, ఎం.శ్రీమన్నారాయణ, వై.అన్నపూర్ణ, విజయలక్ష్మి సుబ్రహ్మణ్య, జే.ఉమామహేశ్వరి, ఏం.సుజాత,బి.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాస్ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా దేవాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కృతనిచ్చేయంతో పనిచేయాలని సూచించారు. నూతన పాలకమండలి హయాంలోనే దేవాలయ నిర్మాణం కనివిని ఎరుగని రీతిలో రూపాంతరం చెందాలని ఆయన ఆకాంక్షించారు. నూతన పాలకమండలి గురు బాధ్యతను భుజాన వేసుకొని ముందుకు సాగితే తాను కూడా సహకరిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. గతంలో పనిచేసినటువంటి పాలకమండలి అనేక నూతన సంస్కరణలకు కేంద్ర బిందువుగా మారి దేవాలయ అభివృద్ధిలో కీలక భూమిక పోషించిందని కేఎల్ఆర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్, జగిని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు జగని రమేష్, పి గణేష్ నేత, ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, బి గోవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నేత వెంకటేశం, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లకు రక్తం కొరత!



**నడుస్తున్నప్పుడు కాళ్లల్లో.. ముఖ్యంగా పిక్కల్లో ఒక మాదిరి నుంచి తీవ్రమైన నొప్పి.** నడక ఆపేస్తే వెంటనే తగ్గిపోతుంది. మళ్లీ నడక మొదలెట్టగానే తిరిగి నొప్పి ఆరంభమవుతుంటుంది.

కొన్నిసార్లు పాదం వేళ్లు రంగు మారి, నల్లగా అవ్వచ్చు. కాళ్ల వాపూ తలెత్తొచ్చు. పాదాల మీద పుండ్లూ పడుతుంటాయి. మలాములు, క్రీములు ఎన్ని రాసినా ఒక పట్టాన మానవు. నెలలు, ఏళ్ల కొద్దీ వేధిస్తూ వస్తుంటాయి. ఏమైందో తెలియక, చిట్కాలను, నాటు వైద్యాలను ఆశ్రయించేవారు ఎందరో. ఫలితం కనిపించక డాక్టర్లనూ మారుస్తుంటారు. **ఇంతకీ ఈ సమస్యలకు కారణమేంటో తెలుసా?** కాళ్లకు రక్త సరఫరా తగ్గటం. మనదేశంలో.. ముఖ్యంగా మధ్యవయసువారిలో తరచూ కనిపించే సమస్యే ఇది. కాబట్టి దీనిపై అవగాహన కలిగుండటం అవసరం.

**మన శరీరం సజావుగా పనిచేయటానికి అన్ని అవయవాలకూ రక్తం సరిగా సరఫరా కావటం చాలా ముఖ్యం.** రక్తనాళ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే ఇది సాధ్యం. ఒకవేళ పూడికలతో రక్తనాళాల లోపలి మార్గం కుంచించుకున్నా, పూర్తిగా మూసుకున్నా చిక్కులు తప్పవు. కాలి రక్తనాళాల్లో ఇలాంటివి తలెత్తితే రకరకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇందుకు పొగ తాగటం, మధుమేహం దగ్గరి నుంచి పాత పుండ్ల వరకూ రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి. మధుమేహంతో మధుమేహం గలవారికి నాడులు, రక్తనాళాలు దెబ్బతినే ముప్పు ఎక్కువ. దీంతో పాదాలు తిమ్మిరెక్కినట్టు, సూదుల మీద నడుస్తున్నట్టు అనిపిస్తుంటుంది. వీటితో పాటు కొత్తగా నడుస్తున్నప్పుడు కాళ్లలో నొప్పి కూడా వస్తున్నట్టయితే రక్త సరఫరా గణనీయంగా తగ్గిపోయిందని అనుమానించాలి. మధుమేహం గల వారిలో రక్తనాళాల గోడల్లో నిరంతరం క్యాల్షియం, కొలెస్ట్రాల్ పోగుపడుతూ వస్తుంటుంది. ఇవి పూడికలుగా ఏర్పడటం వల్ల కాళ్లకు రక్త సరఫరా తగ్గుతుంది. కొన్నిసార్లు రక్తనాళం పూర్తిగా మూసుకుపోవచ్చు కూడా. ఇది తీవ్రమైన నొప్పికి దారితీస్తుంది. కాళ్లు ఉబ్బినా సంకేతమే సిరల ద్వారా చెడు రక్తం.. అంటే ఆక్సిజన్ మోతాదులు చాలా తక్కువగా ఉండే రక్తం గుండెకు చేరుకుంటుంది. అక్కడి నుంచి ఊపిరితిత్తులకు వెళ్లి, ఆక్సిజన్‌ను నింపుకొని తిరిగి గుండెకు వస్తుంది. ఇది ధమనుల ద్వారా అన్ని కణాలకు, అవయవాలకు సరఫరా అవుతుంది. ఇదో నిరంతర ప్రక్రియ. ఒకవేళ కాలి సిరల్లో అడ్డకుంలు ఏర్పడినా, కుంచించుకు పోయినా చెడు రక్తం పైకి చేరటం తగ్గుతుంది. దీంతో క్రమంగా ఉబ్బటం మొదలవుతుంది. తగిన చికిత్స తీసుకోకపోతే కాళ్లలో, పాదాల్లో నల్లటి మచ్చలు ఏర్పడతాయి. ఈ దశలో రక్త ప్రసరణను సరి చేయకపోతే పుండ్లకు దారితీస్తుంది.

**నడుంనొప్పి వస్తోందా?**

పొగ తాగేవారిలో, పొగాకు నమిలేవారిలో, మధుమేహం గలవారిలో కొందరు నడుస్తున్నప్పుడు వెన్నులో లేదా తొడలో నొప్పి పుడుతోందని చెబుతుంటారు. వీరిలో చాలా మందిలో కడుపు వద్ద బృహద్ధమని కుంచించుకోవటం లేదా మూసుకోవటం చూస్తుంటాం. ఈ ప్రధాన రక్తనాళం కుంచించుకున్నా, పూర్తిగా మూసుకున్నా వీపు కండరాలకు రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో నడుం నొప్పి తలెత్తుతుంది. వీపు కండరాలకు రక్త సరఫరా తగ్గితే పాదాలకూ తగ్గుతుందని గుర్తించటం ముఖ్యం. ఇలాంటి పరిస్థితుల్లో నడుస్తున్నప్పుడు నడుం నొప్పితో పాటు పాదాల్లోనూ నొప్పి పుడుతుంది. ఫలితంగా పనులు, ఉద్యోగాలు చేయటం కష్టమవుతుంది.

**రక్తనాళ గోడల వాపుతోనూ..**

కొందరికి రక్తనాళాల గోడల్లో వాపు తలెత్తొచ్చు. దీంతో లోపలి మార్గం సన్నబడుతుంది. ఫలితంగా రక్త ప్రసరణ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. దీన్నే వ్యాస్కులైటిస్ అంటారు. రక్త ప్రసరణ మెరుగవ్వటానికి సమయానికి తగు చర్యలు తీసుకోకపోతే పాదం వేళ్ల చర్మం రంగు మారుతుంది. చివరికి నల్లగా అవుతుంది. ఎందుకంటే రక్త సరఫరా కాకపోవటం వల్ల వేళ్లు కుళ్లిపోతాయి (గ్యాంగ్రీన్). ఇది ఆడవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. దీనికి సాధారణంగా మన రోగనిరోధక శక్తి పొరపాటున మన మీదే దాడి చేయటం వల్ల తలెత్తే స్క్లీరోడెర్మా జబ్బు కారణమవుతుంటుంది.

**తీవ్రమైన కొద్దీ ఇబ్బందీ..**

నడుస్తున్నప్పుడు పాదాలు జలదరించినట్టు అనిపిస్తోందా? సిగరెట్లు, బీడీలు కాల్చే అలవాటు కూడా ఉందా? లేదూ గుట్కా, జర్దా వంటివి నములుతుంటారా? అయితే పాదాలకు రక్త సరఫరా తగ్గటం మొదలైందనే అర్థం. నడుస్తున్నప్పుడు పిక్కల్లో నొప్పి వస్తోందంటే కాళ్లకు గణనీయంగా రక్త ప్రసరణ తగ్గిందనే అనుకోవాలి. కూర్చున్నప్పుడు లేదా పడుకున్నప్పుడు పాదాలు నొప్పి పుడుతున్నాయంటే సమస్య ప్రమాదకర స్థితికి చేరినట్టే. పాదాలకు 90% వరకూ రక్త ప్రసరణ తగ్గిందనే భావించాల్సి ఉంటుంది. పరిస్థితి అలాగే కొనసాగితే వేళ్లు, పాదాలకు రక్త సరఫరా నిలిచిపోయి, ఆ భాగాలు కుళ్లిపోయే (గ్యాంగ్రీన్) ప్రమాదముంది. దీనికి సరైన చికిత్స తీసుకోకపోతే ఆయా భాగాలను తొలగించాల్సి వస్తుంది కూడా.

పాత పుండూ

**రోడ్డు ప్రమాదాల్లో కాళ్లు, పాదాలు విరగటం తరచూ చూస్తుంటాం.** చికిత్స తీసుకున్నాక ఎముకలు బాగానే అతుక్కుంటాయి. కానీ ఎముకలకు పక్కనుండే రక్తనాళం అతుక్కునే క్రమంలో లోపలి మార్గం సన్నబడొచ్చు. కొన్నిసార్లు పూర్తిగానూ మూసుకోవచ్చు. దీంతో రక్తనాళంలో రక్త ప్రసరణ తగ్గిపోయి నొప్పి, జలదరించటం వంటి లక్షణాలు తలెత్తొచ్చు. రక్త సరఫరా పూర్తిగా నిలిచిపోతే వేళ్లు లేదా పాదం నల్లబడే ప్రమాదముంది. చర్మం నల్లబడిందంటే గ్యాంగ్రీన్‌కు సంకేతమనే భావించాల్సి ఉంటుంది.

**ఎలా గుర్తిస్తారు?**

కాళ్లకు రక్త సరఫరాను తెలుసుకోవటానికి డాప్లర్ పరీక్ష కీలకం. ఇందులో రెండు రకాలున్నాయి. 1. ఆర్టీరియల్ డాప్లర్ పరీక్ష. ఇది కాళ్లకు మంచి రక్తాన్ని సరఫరా చేసే ధమనులను పరిశీలిస్తుంది. 2. వీనస్ డాప్లర్ పరీక్ష. ఇది కాళ్ల నుంచి చెడు రక్తాన్ని పైకి చేరవేసే సిరల్లో రక్త సరఫరా తీరును తెలియజేస్తుంది. వీటితో రక్త సరఫరా తగ్గిందా? పూడికలు ఏర్పడ్డాయా? అనేవి తెలుస్తాయి. ఒకవేళ డాప్లర్ పరీక్షలో రక్తనాళం పూర్తిగా మూసుకున్నట్టు తేలితే కాళ్లకు సీటీ యాంజియోగ్రఫీ చేయాల్సి ఉంటుంది. ఇందులో పూడిక తీవ్రతతో పాటు రక్తనాళంలో ఎంత రక్తం సరఫరా అవుతుందో కూడా బయటపడుతుంది. అలాగే గుండె పనితీరును తెలుసుకోవటానికి, గుండె గదిలో రక్తం గడ్డలు లేవని తేల్చుకోవటానికి ఈసీజీ పరీక్ష కూడా చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే గుండె గదుల్లోని రక్తం గడ్డలు కాళ్లలోకి చేరుకునే ప్రమాదముంది.

**చికిత్స ఏంటి?**

కాలి రక్తనాళాలు సంకోచించినా, పూర్తిగా మూసుకున్నా వెంటనే వ్యాస్కులర్ సర్జన్‌ను సంప్రదించాలి. సమస్య తీవ్రతను బట్టి చికిత్సను నిర్ణయిస్తారు. రక్తాన్ని పలుచగా, రక్తనాళాలు విప్పారేలా చేసే మందులు.. కొలెస్ట్రాల్‌ను తగ్గించే మందులు, నొప్పి మందులు మేలు చేస్తాయి. వీటితో ఫలితం కనిపించకపోతే సర్జరీ అవసరమవుతుంది. రక్తనాళంలో కొద్దిభాగంలోనే పూడికలుంటే స్టెంటు వేయటం ద్వారా పాదాలకు తిరిగి సరఫరా పుంజుకుంటుంది. ఒకవేళ పూడిక పొడవుగా ఉంటే బైపాస్ సర్జరీ అవసరమవుతుంది. ఇందులో వేరే చోటు నుంచి రక్తనాళాన్ని తెచ్చి, పూడికకు అటూ ఇటూ అతికిస్తారు. **దీంతో రక్త సరఫరా మెరుగవుతుంది.** అయితే వయసు, సమస్య తీవ్రత, అప్పటికే ఉన్న ఇతరత్రా జబ్బులను పరిగణనలోకి తీసుకొని చికిత్సను నిర్ణయిస్తారని గుర్తించాలి. ఆసుపత్రికి వెళ్లే ముందే అక్కడ ఎల్లవేళలా వ్యాస్కులర్ సర్జన్ అందుబాటులో ఉన్నారో, లేదో చూసుకోవాలి. డాప్లర్, సీటీ పెరిఫెరల్, ఎంఆర్ యాంజియోగ్రఫీ పరీక్షలు అందుబాటులో ఉన్నవే ఎంచుకోవాలి. అన్నింటికన్నా ముఖ్యంగా స్టెంట్ వేయటానికి డీఎస్ఏ (డిజిటల్ సబ్‌ట్రాక్షన్ యాంజియోగ్రఫీ) ల్యాబ్.. సర్జరీకి అవసరమైన సాధనాలు, యంత్రాలు గల అధునాతన ఆపరేషన్ గది ఉందో లేదో చూసుకోవాలి.

## నెల రోజుల పాటు నాన్ వెజ్ మానేస్తే శరీరం ఏమవుతుందో తెలుసా?



**మాంసాహారం తినే వారికి దాని పేరు చెబితేనే ఫుల్ కుషీ అవుతుంటారు.** మాంసం తినడం వల్ల శరీరానికి అనేక రకాల పోషకాలు అందుతాయి. అయితే ఇటీవలి కాలంలో క ొందరు మాంసాహారం మానేస్తున్నారు.

కొందరు వ్యక్తులు మాంసాహారం తినకూడదని కూడా తినేవారికి సలహా ఇస్తున్నారు. దీని గురించి ఉజాలా సిగ్నస్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌లో డైటీషియన్‌గా ఉన్న డా. ఏక్తా సింఘాల్ సమాచారాన్ని పంచుకున్నారు.

**మాంసాహారులు ఇటీవల శాకాహారులుగా మారుతున్నారు.** దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. ప్రధానంగా ఆరోగ్య ప్రయోజనాలు , మొక్కల ఆధారిత ప్రత్యామ్నాయ ఆహారాల లభ్యతకు ఆపాదించబడింది. మాంసాహారం, మాంసాహార అలవాట్లు మానేయడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలుంటాయని వైద్యులు చెబుతున్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్‌లో ఇంటర్నల్ మెడిసిన్ విభాగంలో సీనియర్ కన్సల్టెంట్‌గా ఉన్న డా. అథర్ పాషా మాంసాహారాన్ని వదులుకుంటే మొక్కలతో కూడిన ఆహారపదార్థాల వల్ల శరీరానికి ఎక్కువ పోషకాలు లభిస్తాయని, దీంతో పర్యావరణం కూడా సమతుల్యం అవుతుందన్నారు.

మొక్కల ఆధారిత ఆహారం వల్ల కలిగే **ప్రయోజనాల గురించి మాట్లాడుకుందాం**

మొక్కల ఆధారిత ఆహారంలో గుండె జబ్బులు , అధిక రక్తపోటు, మధుమేహం , క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల గురించి భయపడాల్సిన అవసరం లేదని డా. ఏక్తా సింఘాల్ చెప్పారు. కాబట్టి మీరు మీ ఆహారంలో మొక్కల ఆధారిత ఆహారాలను ఎక్కువగా చేర్చుకుంటే, మీరు మాంసం తినకుండానే అన్ని రకాల అద్భుతమైన పోషకాలను పొందుతారు . ఒక నెల పాటు నాన్ వెజ్ ఫుడ్ తినడం మానేస్తే మీ శరీరంలో ఈ మార్పులు వస్తాయని అంటున్నారు.

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం

హైదరాబాద్ బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్‌లో ఇంటర్నల్ మెడిసిన్ విభాగంలో సీనియర్ కన్సల్టెంట్‌గా ఉన్న డా. మాంసాహారాన్ని వదులుకుంటే మొక్కలతో కూడిన ఆహారపదార్థాల వల్ల శరీరానికి ఎక్కువ పోషకాలు లభిస్తాయని, దీంతో పర్యావరణం కూడా సమతుల్యం అవుతుందని అథర్ పాషా చెబుతున్నారు.

**జీర్ణ శక్తి పెరుగుతుంది**

మొక్కల ఆధారిత ఆహారాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మంచి జీర్ణ శక్తిని ఇవ్వడమే కాకుండా మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. మన ప్రేగు కదలికలు సజావుగా సాగడం వల్ల మనకు ఆరోగ్యకరమైన జీర్ణశక్తి లభిస్తుంది. కాబట్టి మనం తీసుకునే ఆహారంలో ఇలాంటి మొక్కలకు సంబంధించిన పీచుపదార్థాలను ఎక్కువగా చేర్చుకుంటే మలబద్ధకం సమస్య దూరమై, సమర్థమైన జీర్ణవ్యవస్థను సొంతం చేసుకుంటామని డాక్టర్ పాషా చెబుతున్నారు.

**బరువు మేనేజ్ అవుతుంది**

మొక్కల ఆధారిత ఆహారాన్ని అనుసరించడం శరీర బరువును మేనేజ్ చేయడానికి సహాయపడుతుంది . ఎందుకంటే మాంసాహారంతో పోలిస్తే వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా, కడుపు నిండిన భావన త్వరగా అనుభూతి చెందుతుంది , ఎక్కువ కేలరీలు తీసుకునే ప్రసక్తే లేదు.

వాపు నుండి ఉపశమనం లభిస్తుంది

మాంసాహారం, ముఖ్యంగా ప్రాసెస్ చేసిన మాంసాలు మన శరీరంలో మంటను పెంచే గుణం కలిగి ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి ఇవి కాకుండా, మొక్కల ఆధారిత ఆహారాన్ని తీసుకోవడం వల్ల మంటను క్రమంగా తగ్గించవచ్చు , వివిధ దీర్ఘకాలిక వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు.

ఆరోగ్యకరమైన జీవితం కోసం సద్గురు ఇచ్చిన కొన్ని జీవిత చిట్కాలు..!

## ఇంట్లో పెరిగే ముత్యాలు: సంవత్సరానికి ?10 లక్షల ఆదాయం..! ఎలా పెరగాలి



లోతైన సముద్రపు ముత్యాలు చాలా ఖరీదైనవి. ముఖ్యంగా ముత్యాల తలంబ్రాలు, ముత్యాలతో చేసిన ఆభరణాల ధర సాధారణ నగలతో పోలిస్తే రెట్టింపు. **ముట్టికి భారతదేశంలో కూడా చాలా డిమాండ్ ఉంది.**

హైదరాబాద్ నగరాన్ని ముత్యాల నగరంగా పిలుస్తారు. ముత్యాలతో చేసిన అత్యంత అందమైన ఆభరణాలు అంత స్వచ్ఛంగా ఉంటాయని చెబుతారు.

**ముత్యంలో ఎన్నో రకాల లక్షణాలను మనం చూడవచ్చు.** కొన్ని ముత్యాలు తక్కువ ధరలకు లభిస్తాయి. వాటిలో కొన్ని ఖరీదైనవి మరియు వాటి పరిమాణం మరియు బరువును బట్టి వాటి ధర నిర్ణయించబడుతుంది. ముత్యాల తలంబ్రాలు, ఆభరణాలు ధరించడంపై స్త్రీలకు ఇకపై ప్రేమ ఉండదు. కానీ అది దొరకడం కష్టం మరియు ధర ఖరీదైనది.

**వారు బంగారం మరియు వెండిని తయారు చేయలేరు.** ఈ భూమిని మైనింగ్ ద్వారా సేకరిస్తారు. సముద్రపు లోతుల్లో మనకు కనిపించే ముత్యం లాంటిది. అయితే ఇంట్లో ముత్యాలను ఎలా పండించాలి? నీకు ఇలాంటి ఆలోచన కూడా లేదు. కానీ ఇక్కడ ఎవరో ఇంట్లో ముత్యాలు పండిస్తూ ఏడాదికి 10 లక్షలకు పైగానే సంపాదిస్తున్నారు.

అవును, రాజస్థాన్‌కు చెందిన గౌరవ్ పచౌరీ అనే వ్యక్తి ఉద్యోగం మానేసి, తన స్వగ్రామంలో **ముత్యాల వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాడు.** ముత్యాలు ఎలా పెరుగుతాయో కొందరికి ఆశ్చర్యంగా అనిపించవచ్చు? అనే ప్రశ్న తలెత్తడం సహజం. అయితే ఇంత పెద్ద సాహసం చేసి విజయం సాధించాడు.

2017లో మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు. కానీ ప్రభుత్వోద్యోగం పొందాలనే ఉద్దేశ్యంతో మళ్లీ చదువు ప్రారంభించాడు. ఢిల్లీకి తరలించి సిద్ధమయ్యారు. అయితే విజయం ఒక్కటే కాదు. అందుకే ఏదైనా ప్రత్యేకంగా చేయాలి అనుకున్నాడు. ఓ రోజు టీవీలో ఈ మంచినీళ్లలో ముత్యాలు పండించడం గురించి ఓ ఐడియా చూశాడు. దీంతో అతని తలలో కొత్త ఆలోచన మొదలైంది.

**ముత్యాల వ్యవసాయం అనే కొత్త రకం వ్యవసాయం అతని దృష్టిని ఆకర్షించింది.** ఆలస్యం చేయకుండా ఈ సాగుకు కావాల్సిన అన్ని సన్నాహాల కోసం వెతికాడు. 2 సంవత్సరాలు కుటుంబాన్ని ఒప్పించారు. తర్వాత 2022లో, గౌరవ్ ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్‌కు వెళ్లి ముత్యాల వ్యవసాయ చెరువులను పరిశీలించారు. 5 రోజుల పాటు శిక్షణ కూడా పొందారు.

ముత్యాలు విత్తడం ఎలా. దానికి ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలి, ఎలా చూసుకోవాలి, ఎంతకాలం ముత్యం పెరుగుతుంది. ఇలా పదుల సంఖ్యలో ఆలోచనల్లో శిక్షణ పొందాడు. సెప్టెంబర్ 2022 నాటికి, అతను భరత్‌పూర్ జిల్లాలోని తన గ్రామంలో 150 80 అడుగుల చెరువును సిద్ధం చేశాడు మరియు 1.15 లక్షల మస్సెల్స్‌ను విడుదల చేశాడు. మస్సెల్స్ కప్ప పెంకులు, వీటి నుండి ముత్యాలు పెరుగుతాయి.

వాటికి ఆహారం ఇవ్వడం, నీటిని మార్చడం, ఉష్ణోగ్రతను నిర్వహించడం వంటి అన్ని చర్యలు తీసుకున్నారు. మొత్తం రూ.21 లక్షలు ఖర్చు చేసి రూ.55 లక్షలు సంపాదించాడు. ఒకసారి ముత్యాలు పరిపక్వం చెందడానికి సుమారు 21 నెలలు పడుతుంది. ఇప్పుడు ఏడాదికి రూ.10 లక్షలు సంపాదిస్తున్నాడు.

## మీ మొబైల్‌లో ఈ ఒక్క సెట్టింగ్‌తో స్పామ్ కాల్స్ నుంచి ఉపశమనం!

**ప్రపంచ వ్యాప్తంగా ఎంత టెక్నాలజీ పెరిగినా మోసాలు జరుగుతూనే ఉన్నాయి.** ముఖ్యంగా మోసగాళ్లు స్మార్ట్ ఫోన్‌వాడేవారిని టార్గెట్ చేస్తున్నారు. ప్రతిరోజు స్పామ్ కాల్స్‌తో అనేకమంది ఇబ్బంది పడుతున్నారు.


ఈ స్పామ్ కాల్స్ వల్ల ఎలాంటి మోసాలు జరుగుతున్నాయో పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫోన్ కాల్స్ చేస్తూ సదరు వ్యక్తి వివరాలు తెలుసకోవడమో.. లేక ఏదో ఒక లింక్ పంపి దానిని ఓపెన్ చేయగానే వారి వివరాలు తెలుసుకునే విధంగా చేస్తున్నారు. అలాగే బ్యాంకు నుంచి, లేక మీకో పార్సిల్ వచ్చిందని.. అలా రకరకాల మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారు.

**ఈ స్పామ్ కాల్స్ వల్ల ఎంతో తెలివైన వారు కూడా మోసపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.** అయితే ఈ స్పామ్ కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నారు. అయినా సైబర్ నేరగాళ్లు వివిధ కొత్త మార్గాలను ఎంచుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారు. స్మార్ట్ ఫోన్‌లోని కొన్ని సెట్టింగ్‌లను మార్చుకోవడం వలన ఈ స్పామ్ కాల్స్ సమస్య నుంచి తప్పించుకోవచ్చు అని టెక్ నిపుణులు సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్ సంస్థలు ఈ స్పామ్ కాల్స్‌కు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపడుతున్నాయి. స్పామ్ కాల్స్ వినియోగదారుడికి చేరకుండానే ముందస్తుగానే గుర్తించి అడ్డుకునేలా టెక్నాలజీని రూపొందిస్తున్నాయి. ఇది కూడా :

**పెంపుడు కుక్కతో పాటు పని మనుషులకు కూడా ఆస్తి రాసిచ్చిన రతన్ టాటా!**

ఈ స్పామ్ కాల్‌లను నివారించడానికి వినియోగదారులు మోడ్‌ని ఉపయోగించవచ్చని అంటున్నారు. అయితే మోడ్‌ని ఇక్కడ ఎక్కువ కాలం ఆన్‌లో ఉంచలేరు. దీని కోసం మీరు ముందుగా మీ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లోని సెట్టింగ్స్‌కు వెళ్లిన తరువాత కాల్ సెట్టింగ్స్ లేకుంటే సెర్చ్‌లో కాల్ సెట్టింగ్స్ అని టైప్ చేసి సెర్చ్ చేయాలి. అప్పుడు వచ్చిన కాల్ సెట్టింగ్స్ ఆప్షన్ ఎంచుకుంటే దానిలో కాలర్ ఐడీ అండ్ స్పామ్ ప్రొటెక్షన్ ఆప్షన్‌ను ఆన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

ఈ సెట్టింగ్‌ను మార్చడం వల్ల అప్పటివరకు ఉన్న స్పామ్ కాల్‌లు కూడా




సహజంగానే బ్లాక్ అవుతాయి. అయితే అప్పటికే స్పామ్‌గా గుర్తించని ఫోన్ నంబర్లు మాత్రం బ్లాక్ కావు. ఇకపై మీకు ఎటువంటి అనవసరమైన కాల్స్ వస్తే మాత్రం వాటిని నియంత్రించవచ్చు.

థర్డ్ పార్టీ యాప్ నుంచి

ఈ సెట్టింగ్ ఆన్ చేసిన తర్వాత పలు సందర్భాలలో ఇతర నంబర్ల నుంచి కాల్స్ వచ్చే అవకాశం ఉంటుంది. **కానీ గతంలో కంటే స్పామ్ కాల్స్ మాత్రం తగ్గుతాయని చెప్పవచ్చు.** మరోవైపు ఇటీవల టెలికాం నియంత్రణ సంస్థ కూడా ఫేక్ కాల్స్‌ను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని టెలికాం కంపెనీలను కోరింది. మరోవైపు థర్డ్ పార్టీ కాలర్ ఐడి యాప్ ట్రూకాలర్ వినియోగదారుల ఫోన్‌లలో నకిలీ కాల్‌లను నిరోధించడానికి ఫిల్టర్‌లను రూపొందించింది. ట్రూ కాలర్ ఈ ఫీచర్‌ను భారతీయ వినియోగదారుల కోసం తీసుకొచ్చింది. దీనిని గుర్తించుకోండి మీరు ఈ ఫీచర్‌ని ఆన్ చేస్తే మీరు ఎలాంటి ఆన్‌లైన్ డెలివరీని (అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్విగ్గీ, జొమాటో మొదలైనవి) తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కోవచ్చు. ఎందుకంటే డెలివరీ బాయ్‌ల నంబర్‌లు మీ ఫోన్‌లో సేవ్ కానందున, వారు మీకు కాల్ చేయలేకపోవచ్చు. మీ స్మార్ట్‌ఫోన్‌లో ఈ ఫీచర్‌ని ఆన్ చేసిన తర్వాత ఇతర వ్యక్తులు స్పామ్‌గా నివేదించిన అన్ని స్పామ్ కాల్స్ నుంచి మీరు దూరంగా ఉంటారు. అయితే పలు కంపెనీలు మాత్రం ఇంకా స్పామ్ లేదా స్కామ్‌గా గుర్తించబడని నంబర్‌ను ఉపయోగిస్తే, మీకు వారి నుంచి కాల్స్ వచ్చే అవకాశం ఉందని గుర్తించుకోండి.

## రోజూ వీటిని తినండి.. ఇమ్యూనిటీ రెట్టింపు అవుతుంది..!

**ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంగా ఉండాలని అనుకుంటారు.** అయితే రోగ నిరోధక శక్తి బాగా ఉంటే ఆరోగ్యం కూడా బాగుంటుంది. అనారోగ్య సమస్యలు రావు. ప్రతి ఒక్కరూ ఈ రోజుల్లో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి చూస్తున్నారు.

మంచి ఆహారాన్ని డైట్‌లో తీసుకుంటున్నారు. రోగనిరోధక శక్తిని ఎలా పెంచుకోవచ్చు అనేది **ఆరోగ్య నిపుణులు చెప్పారు.** మరి రోగనిరోధక శక్తిని ఎలా పెంచుకోవచ్చు అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. గింజలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఈ గింజలను తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది.

మరి వేటిని తీసుకోవాలి, వేటి ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి అనేది తెలుసుకుందాం. బాదం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. బాదంలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. **బాదంని తీసుకోవడం వలన చక్కటి లాభాలు ఉంటాయి.** ముఖ్యంగా రోగనిరోధక శక్తిని బాదం పెంపొందిస్తుంది. ప్రతిరోజు 5 నుండి 6 బాదం పప్పులను నీళ్లలో నానబెట్టుకుని



ఉదయాన్నే తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. శరీరంలో వాపులు తగ్గుతాయి. దీర్ఘకాలిక సమస్యలు కూడా ఉండవు.

వాల్ నట్స్ ని తీసుకుంటే కూడా ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుంది. వీటిని తీసుకోవడం వలన గుండె జబ్బులు, క్యాన్సర్ ప్రమాదం కూడా ఉండదు. వాల్ నట్స్ తో మెదడు కూడా ఆరోగ్యంగా ఉంటుంది. స్పెర్మ్ ఆరోగ్యానికి కూడా ఇది సహాయపడుతుంది. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా వీటిలో పుష్కలంగా ఉంటాయి. జీడిపప్పుతో కూడా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు. జీడిపప్పును తీసుకుంటే కాపర్, **ఐరన్ అందుతాయి.**

శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని జీడిపప్పు పెంచుతుంది. ఇమ్యూనిటీని కూడా ఇది పెంచుతుంది. పిస్తా కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పిస్తా తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. విటమిన్ బి6 మొదలు అనేక **పోషకాలు వీటిలో ఉంటాయి.** ఎండు ద్రాక్షతో కూడా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు. యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలని కలిగి ఉంటుంది. అలాగే యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు కూడా వీటిలో ఉంటాయి. ఐరన్ ఎక్కువగా వీటిలో ఉంటుంది. రుతుక్రమం సమయంలో మహిళలకు ఇది చాలా మేలు చేస్తుంది. వీటిని రెగ్యులర్ గా తీసుకున్నట్లయితే ఇమ్యూనిటీ పెరుగుతుంది.

## అప్పుడు భారీ బుకింగ్స్.. ఇప్పుడు రికార్డ్ సేల్స్



ఎంజీ కామెట్ ఈవీ, సిట్రోయెన్ ఈసీ3 వంటి వాటికి ప్రత్యర్థిగా ఉన్న 'టాటా టియాగో ఈవీ' అమ్మకాల్లో అరుదైన మైలురాయిని చేరుకుంది. 50,000 యూనిట్ల అమ్మకాలతో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసిన టియాగో ఈవీ బ్రాండ్ ఎంట్రీ లెవెల్ మోడల్.సెప్టెంబర్ 2022లో ప్రారంభమైన టాటా టియాగో ఈవీ కేవలం 24 గంటల్లో 10,000 బుకింగ్స్ అందుకుంది. ఇప్పుడు అమ్మకాల్లో 50వేలు దాటేసింది. డెలివరీలు ప్రారంభమైన మొదటి నాలుగు నెలల కాలంలో 10వేల యూనిట్ల టియాగో ఈవీలను విక్రయించిన కంపెనీ మరో 17 నెలల్లో 40000 యూనిట్ల విక్రయాలను సాధించగలిగింది.

స్కూటర్‌పై వచ్చి కిడ్నాప్.. అదానీ జీవి తంలో భయంకర ఘటన టియాగో ఈవీ రెండు బ్యాటరీ ఆప్షన్స్ పొం దుతుంది. ఒకటి 250 కిమీ రేంజ్ అందించే 19.2 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్, మరొకటి 315 కిమీ రేంజ్ అందించే 24 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్. ఈ ఎలక్ట్రిక్ కారు 55 కేడబ్ల్యుహెచ్ ఎలక్ట్రిక్ మోటారును పొందుతుంది. ప్రారంభం నుంచి మంచి అమ్మకాలను పొందుతున్న టాటా మోటార్స్ సరసమైన మోడల్ టాటా టియాగో ఈవీ ప్రారంభ ధరలు రూ. 7.99 లక్షలు (ఎక్స్ షోరూమ్).

## వీటిని రోజూ తిన్నారంటే చాలు.. లీటర్ల కొద్దీ రక్తం తయారవుతుంది..!

ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో వయసుతో సంబంధం లేకుండా చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. **ఐరన్ లోపం కారణంగా రక్తహీనత సమస్య వస్తోంది.**

మన శరీరంలో అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా చేయడానికి హిమోగ్లోబిన్ చాలా అవసరం. హిమోగ్లోబిన్ ను తయారు చేయడానికి ఐరన్ కీలకమైన పాత్రను పోషిస్తుంది. శరీరంలో ఐరన్ లోపిస్తే రక్తహీనత సమస్య వస్తుంది. **రక్తహీనత సమస్య కారణంగా ఎన్నో రకాల వ్యాధులు వస్తాయి.** అందువల్ల రక్తహీనత సమస్య లేకుండా చూసుకోవాలి.

రక్తహీనత సమస్య ఉన్నప్పుడు కొన్ని **ఆహారాలు తప్పనిసరిగా తీసుకుంటే ఆ సమస్య నుంచి బయట పడవచ్చు.** సమస్య తీవ్రత ఉన్నప్పుడు ఇలా ఆహారం ద్వారా మనం ఐరన్ లోపాన్ని నివారించవచ్చు. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు డాక్టర్ ని సంప్రదించి డాక్టర్ చెప్పిన సూచనలు పాటిస్తూ ఇప్పుడు చెప్పే ఆహారాలను రెగ్యులర్ గా తీసుకుంటే తొందరగా రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు.

గుడ్లు, చేపలు, బీన్స్, పాలకూర, మునగాకు, చిలగడదుంప, బ్రకోలి, బటాని, శనగలు, బీట్ రూట్ వంటి వాటిని ఆహారంలో భాగంగా చేసుకుంటే మన శరీరానికి అవసరమైన ఐరన్ అందుతుంది. దీంతో రక్తహీనత సమస్య లేకుండా ఉంటుంది. **మాంసాహారం తినే వారైతే వారంలో రెండు సార్లు తీసుకోవాలి.** అప్పుడు రక్తహీనత సమస్య ఉండదు. ఎప్పుడైనా సరే మన ఆహారంలో మార్పులను చేసుకుంటేనే ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు.

# వాకింగ్.. టైమింగ్!



నడకను మించిన వ్యాయామం లేదు. నిత్యం కనీసం 8వేల అడుగులైనా వేస్తే.. ఆరోగ్యానికి ఎంతో మేలు. కానీ, ఉదయాన్నే వాకింగ్‌కు వెళ్లడం అందరికీ సాధ్యంకాదు. అలాంటివారు సాయంత్రపు నడకను ఎంచుకుంటారు. అయితే.. ఉదయపు వ్యాయామం మంచిదా? సాయంత్రం వాకింగ్ బెటరా? అన్న అనుమానం చాలామందిని తొలుస్తూ ఉంటుంది. అందుకే, ఏ సమయంలో నడక సాగిస్తే ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయో తెలుసుకుందాం.

**మార్నింగ్ వాక్‌తో..**

తెల్లవారుజామున నడక.. శారీరక, మానసిక ప్రయోజనాలను అందిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పార్కుల్లో, ప్రశాంతమైన వాతావరణంలో వాకింగ్ చేయడం.. మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. ఉదయాన్నే శరీరానికి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందితే.. రోజంతా హుషారుగా గడుస్తుంది. మనసు ప్రశాంతంగా ఉండి.. మనిషిలో సృజనాత్మకత పెరుగుతుంది. అది.. పనిపై అనుకూల ప్రభావం చూపుతుంది. జీవక్రియల రేటు పెరిగి.. బరువు కూడా తగ్గుతుంది. మార్నింగ్ వాక్ వల్ల శరీరంలోని కొవ్వు కరిగి.. శక్తిగా మారుతుంది.

**సాయంత్రం నడకతో..**

రోజంతా పనిచేసి అలసిపోయిన వారు.. సాయంత్రపు నడకతో రిలాక్స్ అవుతారు. పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. గాఢమైన నిద్ర పడుతుంది. నిద్రలేమితో బాధపడేవారికి సాయంత్రం నడక మంచి ఫలితాలను అందిస్తుంది. రాత్రి భోజనం తర్వాత ఓ 10 %-% 15 నిమిషాలు నడిస్తే.. జీర్ణ సమస్యలు కూడా దూరం అవుతాయి.

**ఏది బెస్ట్ టైమ్?**

నిజానికి ఉదయం నడిచినా.. సాయంత్రం నడిచినా ఆరోగ్యానికి మేలే! కాబట్టి.. మీకు అనువుగా ఉన్న సమయాన్నే వాకింగ్ కోసం ఎంచుకోండి. ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

# సత్య చెప్పిన గీత!



జయ జయ ధ్వానాలు.. పూల వానలు.. దేవతలు వెలిగించిన దీపాల వరుసలు.. విజయ దరహాసంతో సత్యాకృష్ణులు. నరకాసుర సంహారం జరిగింది. దీపావళి పుట్టింది. సత్యాదేవి విక్రమ పరాక్రమాలను శ్రీకృష్ణుడితోపాటు లోకమూ సంభ్రమాశ్చర్యాలతో తిలకించింది. అతి సుకుమారి అయిన శ్రీకృష్ణుడి ప్రియసఖి అలవిగాని రాక్షసులను అలవోకగా మట్టుబెట్టింది. ఈ సన్నివేశానికి ముందు సత్య వేరు, తర్వాతి సత్య వేరు! కన్నయ్య ప్రణయ రాణిగా పరిచయమున్న ఆమె వీరనారిగా వెలిగిన సందర్భమది. గరుత్మంతుడి మీద నిలబడి వింటినారిని సంధించిన ఆమె నారీలోకానికి సాటిలేని సూచనలు చేసింది. కురుక్షేత్రంలో శ్రీకృష్ణుడు మానవాళికి గీతను బోధిస్తే, ఈ యుద్ధక్షేత్రంలో సత్యాదేవి మహిళామణులకు మన్నికైన సంగతుల్ని నేర్పింది. రణరంగానికి వెళ్లడం నుంచి విజయంచేజిక్కించుకునేంత వరకూ ఆమె వేసిన ప్రతి అడుగూ ఓ పాఠమే! యుద్ధం ఎప్పుడూ కఠినంగానే ఉంటుంది. సత్య కాలమైనా.. సత్యా కాలమైనా. అప్పుడూ ఇప్పుడూ విజయానికి శక్తి ఒక్కటే చాలదు, యుక్తి కూడా ఉండి తీరాల్సిందే. గెలుపు పొందాలంటే ఎంత శ్రద్ధతో శ్రమించి పనిచేస్తామో అంతే ప్రశాంతంగా దాన్ని కొనసాగించాలంటుంది సత్యగీత. మనసైన వాడిని మనువాడటమే కాదు, మనవాడిని చేసుకోవడమూ మనసున పట్టాలంటుంది. స్త్రీగా సుందర సుకుమార సౌరభాలు ఎంత అవసరమో, ధీర వీర గుణసమూహాలూ అంతే అవసరం అంటుంది. అలాగని మనమేం రుద్రకాళిలా భద్రకాళిలా కనిపించనక్కర్లేదు. అవసరమైన చోట అనితరమైన శక్తిని అనుసంధానం చేస్తే సరి! దుర్గమ్మ చేసింది అదే%ొ% సత్యమ్మ చేసిందీ అదే%ొ% నేటి ప్రతి అమ్మా చేయాల్సిందీ కచ్చితంగా అదే!!

**మెప్పించి ఒప్పించి**

ఓ క్లిష్టమైన పనిలో ముందడుగు వేసే ముందు మనకు దగ్గరి వాళ్లు తప్పకుండా అందులో కష్టనష్టాలను చెబుతారు. ఇప్పుడు ఆ పనిచేయడం అంత అవసరమా అన్న సందేహాన్నీ వెలిబుచ్చుతారు. సాక్షాత్తూ కృష్ణపరమాత్మ కూడా సత్యాదేవి యుద్ధరంగానికి వస్తానంటే అలాగే చెప్పాడు. 'సత్యా యుద్ధ రంగమంటే ఏం అనుకున్నావు. పువ్వుల మీద వాలే తుమ్మెదల ఝంకారాలు కాదు, భయంకరమైన ఏనుగుల ఘీంకారాలు వినిపిస్తుంటాయక్కడ. అక్కడ కనిపించేవి పిల్లగాలికి తామరపువ్వుల మీద రేగే పుప్పొడి రేణువులు కాదు, వేగంగా పరిగెత్తే గుర్రపు డెక్కల చివరల నుంచి లేచిన దుమ్ము దుమారాలు. ఆ చోటంతా శూలాలూ, ఖడ్గాలూ, రాక్షసులూ. సుకుమారీ నువ్వెక్కడ, ఆ రణరంగం ఎక్కడ? నేను ఇప్పుడే వచ్చేస్తానుగా%ొ% ఉండు' అంటాడు కృష్ణుడు. భామ వదలదు. అన్ని చెప్పాడని భయపడదు. తనను వద్దన్నాడని చిన్నబుచ్చుకోదు. ప్రాణ సఖుడికి మరింత దగ్గరగా చేరుతుంది. భుజం మీద గడ్డం ఆన్చి ఆయనకు మాత్రమే వినిపించేలా%ొ% 'దానవులు ఉంటేనేం%ొ% రాక్షస సమూహాలు ఉంటేనేం%ొ% శత్రు దుర్భేద్యమైన కోటల్లాంటి మీ భుజాల వెనుక నేనుంటే%ొ% నాకేం భయం' అన్నది. కాస్త పక్కకు జరిగి రెండు చేతులూ జోడించి నమస్కరించింది. ఆ మాటలకు కృష్ణుడు తబ్బిబ్బయ్యాడు. అభిమానంగా ఓ చూపు చూశాడు. 'దా%ొ% ఎక్కు' అన్నాడు పక్షీంద్రుడి వంక చూపుతూ. అదీ సత్యాసతీ సంధత!! సత్యమ్మ యుద్ధంలో తొలిమెట్టు ఎక్కింది ఇక్కడే. పెద్ద సవాళ్లు, మన వాళ్ల సలహాలు, ముందుకు వెళ్లే ఆలోచనలు.. అన్నిటినీ ఎలా నిర్వహించుకోవాలి అన్నదానికి చక్కనైన ఉదాహరణ ఈ సందర్భం.

**ఆత్మ విశ్వాసానికి ప్రతీకలా..**

నరకుడు భయంకరమైన రాక్షసుడు. పద్నాలుగు లోకాలనూ ఆక్రమించాడు. ఎంతో బలగం ఉన్నవాడు. యుద్ధం అనగానే లక్షల సైన్యాన్ని మోహరించాడు. శ్రీకృష్ణుడు పాంచజన్యం పూరించగానే వాళ్లంతా గోలగోలగా కదిలారు. ఢంకాలూ బూరలూ పెద్దపెద్ద వాయిద్యాలతో చప్పుళ్లు చేస్తూ అరుస్తున్నారు. అయితేనేం, సత్య వెరవలేదు. అవసరం అనుకున్నప్పుడు అడుగు ముందుకు వేయడమే తప్ప వెనక్కి తిరిగే లక్షణమే లేదు ఆమెకు. నరకుడు ముందుకు ఉరకడం చూసి స్వామి చేతి నుంచి ధనుస్సును అందుకుంది. యుద్ధం నేను చేస్తాగా, నీకెందుకు%ొ% అంటూనే విలాసంగా వింటిని అందించిన కృష్ణుడే విస్తుపోయేలా శస్త్రాలు ప్రయోగించింది. తను బాణాలు సంధించడానికి ఎక్కడా ఇబ్బంది రాకుండా పొడవాటి జడను ముడివేసింది. చీర నడుముకు చుట్టింది. నగలన్నిటినీ సర్ది పెట్టింది. రాక్షస సంహారానికి స్వామి వినియోగించే మహత్తరమైన ధనువును చేతితో పట్టుకుని వంగి వింటినారిని కట్టి%ొ% టంకారం చేస్తుంటే సాక్షాత్తూ శ్రీకృష్ణుడే విస్తుబోయి చూశాడట. ఎంత వేగంగా విల్లును పట్టుకుందో, అంతే వేగంగా అస్త్రాలు సంధించడం మొదలుపెట్టింది. ఎడమకాలు ముందు పెట్టి, కుడికాలిని వంచి పట్టి ఆమె బాణాలు వేసే తీరుకు శ్రీహరి ముగ్ధుడైపోయాడు. ప్రచండమైన వేగంతో ప్రయాణించే గరుత్మంతుడి మీద ఆమె నిలబడి శరం సంధిస్తుంటే ప్రళయ కాలపు సూర్యుడిలా కనిపించిందట. ఒక్కో అస్త్రాన్నీ మంత్రించి రాక్షసుల మీదకు వదులుతుంటే కుప్పలకొద్దీ జనం చచ్చారట. అనుకుంటూ ముక్కున వేలేసుకున్నాడట నారాయణుడు. రుక్మిణమ్మ బొమ్మల పెండ్లిండ్లు చేస్తున్నదట పల్లకీలో పోయిరామ్మా%ొ% అంటే అలసిపోతాను నావల్ల కాదు అని చెప్పే ఈ సుకుమారి రణరంగానికేల వచ్చింది. మగవాళ్లను చూస్తేనే పక్కకు తప్పుకొనే ఈ పడతి పగవాళ్లని మట్టికరిపిస్తున్నదా. బంగారపు ఉయ్యాలనెక్కమంటేనే భయమంటుందే%ొ% ప్రచండ వేగంతో ప్రయాణించే ఈ గరుత్మంతుడి మీద ఎక్కి యుద్ధం చేస్తున్నదా%ొ% అనుకున్నాడట పరంధాముడు. నిజంగానే%ొ% బంగారు ఉయ్యాల ఎక్కమంటే భయం అనేంత పిరికిగా కనిపించిందీ ఆ సత్యే. ఇవాళ ఖగపతి మీద వీర విహారం చేస్తున్నదీ ఆ సత్యే. అవును అవసరాన్ని బట్టి అవతారం ఎత్తాల్సిందే! కావాలనుకున్న చోట ఆత్మవిశ్వాసంతో కనిపించాల్సిందే! సమస్యను తీర్చాలంటే తెగించి వచ్చి తెలిసిన శస్త్రాలన్నీ ప్రయోగించాల్సిందే! ఆడది అంటే అబల కాదు%ొ% సబల అని త్రేతాయుగంలోనే నిరూపించిన సత్యభామ బాట%ొ% రోజువారీ జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలుకీ అష్టాక్షరీ మంత్రంలా పనిచేస్తుంది.

**చెరగని ప్రశాంతత**


సత్య శ్రీకృష్ణుడితో కలిసి నరకుడి మీద యుద్ధం చేస్తున్నది. శత్రువుల నుంచీ వచ్చే బాణాల పరంపర కొనసాగుతూ ఉంది. వాళ్లు అరుస్తున్నారు. ఈవిడా గర్జిస్తున్నది. సవాళ్లు%ొ% ప్రతి సవాళ్లు. కన్ను తిప్పే వల్ల లేదు. క్షణం ఏమరుపాటు ప్రమాదాన్ని కొని తెస్తుంది. అలాంటప్పుడు ఎవరైనా ఎలా ఉంటారు. భీకరమూర్తిలా కనిపిస్తారు. వీరత్వానికి ప్రతీకలా ఉంటారు. కానీ సత్యలో వీర, శృంగార, భయ, రౌద్ర, విస్మయ భావాలన్నీ ఒకేసారి కనిపించాయట. రౌద్రమూ, శృంగారమూ ఒకేసారి అదీ యుద్ధరంగంలో ఎలా కనిపిస్తాయి%ొ% అన్న అనుమానం కలగడం సహజమే. కానీ ఆమెలో కనిపించాయి. తన ప్రియసఖుడితో కలిసి శత్రువు మీద యుద్ధం చేస్తున్నది. అసురుడి మీదికి ఓ అస్త్రం విసురుతున్నది. స్వామి వైపు వెనక్కి తిరిగి 'చూశారా%ొ%' అన్నట్టు ఓ నవ్వు నవ్వుతున్నది. మళ్లీ బాణం ఎక్కుపెట్టి%ొ% ప్రాణనాథుడిపైకి ఓ క్రీగంటి చూపు విసురుతున్నది. కోమలాంగి వీరత్వం చూసి మురారి ముచ్చట పడుతూ అలా చూస్తూ ఉండిపోయాడట. అంటుంది పోతన భాగవత పద్యం. యుద్ధం చేస్తున్న సత్యాదేవి ముద్దుల ముఖం నందనందనుడికి చంద్రబింబంలా కనిపిస్తున్నదట. నరకాసురుడికి మాత్రం మండే సూర్యుడిలా గోచరమైందట. గాలికి ఎగురుతున్న ఆమె చీరకొంగు ఆయనకు మన్మథ పతాకంలా కనిపిస్తే.. రాక్షసుడికి ధూమకేతువు (పొగతో కూడుకున్న తోకచుక్క)లా కనిపించిందట. ఆమె అటూ ఇటూ తిప్పుతూ బాణాలు వేస్తున్న విల్లు స్వామికి కాముడి వలయంలా కనిపిస్తే, రాక్షసుడికి కాలుడి భాను పరివేషంలా తోచిందట. శత్రువులకు నీరసం తెప్పిస్తూ, సొంత వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ సాగిందామె యుద్ధం. ముఖ్యమైన పనుల్లో పడి నవ్వడాన్ని మరిచిపోయే వాళ్లు తప్పకుండా గమనించాల్సిన అంశం ఇది. హడావుడిగా ఉన్నామంటూ భాగస్వామిని పక్కన పెట్టే వాళ్లు పరిశీలించాల్సిన విషయం ఇది. మనది సత్య చేసిన దానికన్నా పెద్ద యుద్ధమా! నరకాసురుడికన్నా పెద్ద ఇబ్బందా!! ఎంత ప్రశాంత చిత్తంతో పనులు చేస్తే అంత విజయం అన్నది ఇక్కడ సత్య చెప్పిన పాఠం. అవును అలాగే సత్య గెలిచింది. సత్యాకృష్ణులు గెలిచారు. నరకుడు ఓడాడు. దీపావళి వచ్చింది. ఇంతులంతా ఇదే రీతిలో సత్యగీతను పాటిస్తే%ొ% ఇంటింటా నిత్య దీపావళే!

# ఎటమటం - మా మాటే










పాపం..! సర్కారోళ్లు ఏ పని పెట్టుకున్నా.. అది ఎదురు గొడుతున్నదట. కారు పార్టీ వాళ్లను ఇరుకునపెడదామని ఎన్ని ఉచ్చులు పన్నినా.. ఆఖరికి అవి హస్తం నేతల మెడకే సుట్టుకుంటున్నయట. ఈ మధ్య ఓ కాంగ్రెస్ నాయకుడు పొలిటికల్ బాంబులు.. ఆటం బాంబులు అనుకుంట చేతులనే పట్టుకొని తిరుగుతున్న విషయం ఎరుకే కదా! అటు దిరిగి ఇటు దిరిగి ఆ బాంబులు వాళ్ల సారు సీటు కిందనే పేలే మోపయ్యాయట. హస్తం గుర్తు కీలక నేత ఒకరు ఢిల్లీ పోయి 'ఈనె ఉంటే ఇందిరమ్మ పెట్టిన పార్టీ ఆగమాగమయ్యే కాడికి వచ్చి'ందని ఫిర్యాదు చేసిండట. 'మరేం జేద్దమంటవ్' అని ఢిల్లీ పెద్దలు అడగగా.. 'నాకు ఇయ్యండి. ఢిల్లీకి ఏం కావాల్లో నేనే చూసుకుంట' అని అన్నడట. ఈ మాట పెద్దలకు కూడా బాగా నచ్చుడంతో.. 'టైం చూసి బొట్టుపెట్టి పిలుస్తం పో' అని ఒట్టేసి చెప్పింగ్రట. అయినా ఆ కీలక నేత కదలకుండా అక్కడే నిలబడ్డడట. దాంతో 'మా మాటే శాసనం. ఇక నువ్వే ముఖ్యనేతవు పో' అని మరోసారి ఆన పెట్టింగ్రట. ఇక అప్పటి నుంచి కీలక సారు అనుచరులు ఆగుతలేరు. 'మా సారు ముఖ్యమంత్రి అని పోస్టర్లు, బ్యానర్లు తయారు చేసి సోషల్ మీడియాల గింగిరాలు తిప్పిస్తున్నరు.

**ఎమ్మెల్యేల మొర..!**

ఆ మంత్రక్క దంపతులతో ఎవరికి గండముందో తెలియక ఎమ్మెల్యేలు హడలిపోతున్నరట. ఆ మేడం, వాళ్ల సారు కలిసి ఏ నియోజకవర్గానికైనా టూర్‌కి వెళ్తే.. అక్కడి స్థానిక ఎమ్మెల్యేకు గండం పొంచినట్టేనట. వందలాది మంది కార్యకర్తలు జెండాలు పట్టుకొని ఎదురుబడి 'జై కాంగ్రెస్, జైజై అక్క దంపతులు' అంటే చాలు.. ఈ నియోజకవర్గం తమదేనని పుసుక్కున కూసేత్తరట వారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి తామే పోటీ చేస్తున్నమని చెప్పేత్తరట. ఆ మధ్య ఓ పంచాయితీకి పోలీసు స్టేషన్‌కు పోయి ఎస్ఐ సారును లేపి మరీ కూసున్నది గదా..! గా.. మంత్రి దంపతులతోనే ఈ కిరికిరి అంత. పరకాల వెళ్లినప్పుడల్లా.. 'వచ్చేసారి మా బిడ్డదే ఈ సీటు' అని ఓ కూత కూసి వత్తున్నరట వారు. ఆ మాటకు మండిన స్థానిక ఎమ్మెల్యే, ఆ దంపతులు రోడ్డు మీద కొట్టుకున్న సంగతి ఎరుకే గదా. ఈ మధ్య పాలకుర్తికి వెళ్లిన దంపతుల్లో ఒకరు వచ్చే ఎన్నికల్లో తాను ఇక్కడి నుంచే పోటీ చేస్తనని కార్యకర్తలకు చెప్పిగ్రట. ఈ మాట విన్న అక్కడి చెయ్యి పార్టీ ఎమ్మెల్యే అగ్గిమీద గుగ్గిలం అయిపోయిందట. భూపాలపల్లి పోయి 'మా అల్లుడు వస్తడు' అని అన్నరట. ఇట్లా ఎక్కడికి పోయినా.. 'మాకు చెరొకటి, మా బిడ్డకు, మా అల్లునికి ఒక్కో నియోజకవర్గం' అని పప్పు బెల్లం పంచినట్టు పంచుతుండటంతో విసుగెత్తిపోయిన ఎమ్మెల్యేలు అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిగ్రట. 'ముందుగా అక్క సీటు ఊడగొట్టి మమ్ముల నిమ్మళంగ ఉంచుగ్రి' అని మొరపెట్టుకున్నరట.

**ఎర్తు పెడుతున్నరా..?**


'తన కిందికి కల్లు నీళ్లు తెచ్చే పనేదో చేస్తన్నడు' అని ముఖ్యనేత అనుమాన పడిపోతున్నడట. కాంగ్రెస్‌ను నడిపించే పదవి వస్తదని ఆశపడి భంగపడ్డ నేత ఉన్నడు కదా. అగో ఆయన మీదనే మన ముఖ్యనేతకు శంక ఉన్నది. అసలే రాహుల్‌గాంధీకి దోస్తని పేరున్నది. కనపడకుండా ఏదో ఎర్తు పెట్టే పనిలో ఉన్నడని ముఖ్యనేత జంకుతున్నడట. తాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకున్ని కానీ, తనది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోవాల్సి వస్తోందని, ఈ మధ్య సీనియర్ నాయకుడొకరు రోడ్డు మీదికి వచ్చి నెత్తినోరు బాదుకున్నడుగా. అగో.. ఆ నాయకునితోని సదరు నేత జట్టు కట్టిండట. ఈ మధ్య ఎటుపోయినా ఇద్దరూ అతుక్కపోయి తిరుగుతున్నరట. ముచ్చట్లు పెడుతున్నరట. మున్షీ మేడమ్‌కు షికాతి చేసింగ్రట. వీళ్ల పోకడను చూసే ముఖ్యనేత తెగ ఇబ్బందితో ఉన్నడని జనం అనుకుంటున్నరు.

**చైనా బ్రదర్స్ కుర్సీ కిరికిరి**

ఆ.. ఇద్దరు బ్రదర్స్‌కు చైనా బ్రదర్స్ అని పేరుంది. చైనా సరుకుకు తక్కువ ధరే కానీ ఎప్పుడూ సక్కగ పని చేయవు. వీళ్లు అంతేనటా. డబుల్ ఇంజిన్ లెక్క ఉండి అభివృద్ధి చేస్తరనుకుంటే చైనా ఇంజిన్ల లెక్క తయ్యారయింగ్రట వారు. వారిలో ఒకరు అమాత్య పదవిలో ఉండగా.. ఇంకోకరు ఆ మాత్రం పదవి నాకు రాదా? అని ఎదురుచూస్తున్నడట. వీళ్ల సంగతి పసిగట్టిన ముఖ్యనేత బగ్రెకు ఎగేత్తన్నడట.. దూడెకు సగేత్తన్నడట. ఇక అప్పటి నుంచి అన్న మొహం తమ్ముడు, తమ్ముడి మొహం అన్న జూసుడు లేదట. అమాత్య కూటంలో ఇద్దరన్నదమ్ములు గుత్పలు పట్టుకునే కాడికి వచ్చింది. 'ఇద్దరిద్దరు పంచాయితీల పడి మమ్ములను మర్సిపోతున్నరు' అని అంటున్నరు నియోజకవర్గం ప్రజలు.

# పచ్చదనంలో ప్రమాద ఘంటికలు

కొలంబియాలోని కాలీలో 2024 అక్టోబర్ 28న జరిగిన జీవవైవిధ్య సదస్సులో ఐయూసీఎన్ (ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్) తన మొదటి ప్రపంచ వృక్ష అధ్యయన నివేదికను విడుదల చేసింది. ప్రపంచంలోని 38 శాతం వృక్షజాతులు కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయని తన 'రెడ్ లిస్ట్'లో తెలిపింది. ప్రతి మూడింటిలో ఒక వృక్షజాతి అంతర్ధానమయ్యే పరిస్థితి దాపురించడం జీవజాతులన్నింటినీ పెను ప్రమాదంలో పడవేయబోతున్నది. పక్షి, జంతు, సరీసృప, ఉభయచర జాతుల కంటే ఎక్కువ వృక్షజాతులు నశించే ప్రమాదం పొంచి ఉండటం తీవ్రంగా ఆందోళన కలిగించే పరిణామం. దాదాపు 38 శాతం వృక్షజాతులు అంతరించనున్నాయనే ఐసీయూఎన్ 'రెడ్ లిస్ట్' జీవవైవిధ్యానికి, పర్యావరణ సమతుల్యతకు జరుగబోయే విధ్వంసాన్ని కళ్లకు కట్టినట్టు చూపుతున్నది.




**అడవుల వినాశనం మానవజాతికి మరణశాసనం**

**డొరొతీ స్టాంగ్**

1948లో స్థాపించిన ఐయూసీఎన్ సంస్థ ప్రకృతి పరిరక్షణ, సహజవనరుల సమర్థ వినియోగంపై అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి స్థితిని, దాన్ని కాపాడటానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఇది కృషి చేస్తున్నది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సమాచార సేకరణ, విశ్లేషణ, పరిశోధన తదితర అంశాలపై జరిగే సమావేశాల్లో పాల్గొని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ సంస్థలకు దిశానిర్దేశం చేస్తుంది. ఈ సంస్థ అక్టోబర్ 28న విడుదల చేసిన రెడ్ లిస్ట్ ఇప్పుడు పర్యావరణ శాస్త్రవేత్తలను, ప్రకృతి ప్రేమికులను ఆందోళనకు గురిచేస్తున్నది. మొత్తం 47,282 వృక్షజాతులపై మదింపు జరుగగా.. 16,425 జాతులు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నట్టు తేలింది. అలాగే ఈ విధ్వంసం బారినపడ్డ వృక్షాల సంఖ్య, అంతరించిపోయే పక్షి, జంతు, సరీసృప, ఉభయచర జాతుల సంఖ్యకు రెండింతలకు పైగా ఉండటం గమనార్హం. భూగోళ పర్యావరణ వ్యవస్థలో చెట్ల పాత్ర ఎంతో కీలకమైనది. అవి బతుకుతున్నాయడం కంటే మనల్ని బతికిస్తున్నాయనడం ఉత్తమం. భూమిపై జీవం వర్ధిల్లడానికి, కోట్లాది మంది (1600 కోట్లు) మానవుల ప్రాణాలకు, వారి జీవనోపాధికి ప్రత్యక్షంగా, పరోక్షంగా వృక్షాలు దోహదపడుతున్నాయి. 2020లో ప్రపంచ అటవీ విస్తీర్ణం 4.06 బిలియన్ హెక్టార్లు (1000 కోట్ల ఎకరాలు)గా ఉంది. మొత్తం భూ విస్తీర్ణంలో ఇది 31 శాతం. ఇందులో 54 శాతం కేవలం ఐదు దేశాల్లో (బ్రెజిల్, కెనడా, చైనా, రష్యా, అమెరికా) ఉంది. అటవీ విస్తీర్ణం పరంగా రష్యాది ప్రథమ స్థానం. 2009లో మూడింట రెండొంతుల అటవీ విస్తీర్ణం 10 దేశాల్లోనే ఉండేది. అవి బ్రెజిల్, కెనడా, చైనా, రష్యా, అమెరికా, ఆస్ట్రేలియా, కాంగో, భారత్, ఇండోనేషియా, పెరూ. 2023లో ప్రపంచం 6.37 మిలియన్ హెక్టార్ల అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయింది. 2030 వరకు అటవీ నిర్మూలనను పూర్తిగా అరికట్టాలనే 140 దేశాల లక్ష్యం కంటే ఇది 45 శాతం అధికం కావడం గమనార్హం. వివిధ కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏటా భూగోళం పెద్ద విస్తీర్ణంలో అటవీ భూమిని కోల్పోతున్నది. ప్రాంతం, దేశాలను బట్టి ఆ కారణాలు మారుతున్నాయి. వ్యవసాయ భూమి విస్తరణ, వివిధ అవసరాలకు చెట్ల నరికివేత, పట్టణీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, గనులు, దావానలాలు వాటిలో ప్రధానమైనవి. అటవీ నిర్మూలన భ యంకరమైన వాతావరణ మార్పులకు దారితీస్తుండటం ఇప్పుడు ప్రపంచాన్ని కలవరపరుస్తున్నది. మన దేశంలో పరిస్థితులు ఇంకా దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2021 వరకు భారత్‌లో అటవీ విస్తీర్ణం 80.0 మిలియన్ హెక్టార్లు(20 కోట్ల ఎకరాలు)గా ఉండేది. ఇది దేశ భూ భాగంలో 21.71 శాతం. అయితే, 2015-2020 మధ్యకాలంలో ఏటా 6,68,000 హెక్టార్ల మేరకు అటవీ నిర్మూలన జరిగింది. దీని వల్ల భారత్ భారీగా అటవీ భూ భాగాన్ని కోల్పోయింది. 2000 సంవత్సరం నుంచి చూసుకుంటే 23.3 లక్షల హెక్టార్ల అటవీ భూమిని మన దేశం కోల్పోయింది. ఇది ఏడాదికి 6 శాతం. సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించడం, పంటల మార్పు, పునర్వనీకరణ, అటవీ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అడవుల విస్తీర్ణం తగ్గిపోవడాన్ని నిరోధించగలవు. వ్యవసాయం కోసం జరిగే భూవిస్తరణను ఇవి అరికడతాయి. తత్ఫలితంగా అడవుల నరికివేత తగ్గిపోతుంది. మనకు ఇప్పుడు అందుబాటులో ఉన్న వ్యవసాయ భూమినే సమర్థవంతంగా వాడుకోవడం, మరింత ఎక్కువ దిగుబడి సాధించడమే పై పద్ధతుల ప్రధాన ఉద్దేశం. వాణిజ్యపరంగా, కట్టడాల నిర్మాణానికి కలపను వాడకుండా ప్రత్యామ్నాయ వనరులు వినియోగించడం, కాగితపు వాడకానికి చెక్క గుజ్జుకు బదులు వేరే పద్ధతులను అన్వేషించడం లాంటివి చెట్లను రక్షింపగలవు. నరికివేతను పూర్తిగా తగ్గించి, పునర్వనీకరణ అంటే అడవులను తిరిగి పెంచడం అంత సులభమేమీ కాదు, అలాగని అసాధ్యం కూడా కాదు. ఉదాహరణకు, కోస్టారికా ఎప్పుడో కోల్పోయిన వర్షాధార ఉష్ణమండల అడవిలో కొంతభాగాన్ని విజయవంతంగా పునరుజ్జీవింపజేయగలిగింది. అయితే, దీనికి 50 ఏండ్లు పట్టింది. అలాగే పునర్వనీకరణలో భాగంగా 1950 నుంచి ఇప్పటివరకు చేపట్టిన పలు కార్యక్రమాల ద్వారా దక్షిణ కొరియా అటవీ విస్తీర్ణం 35 నుంచి 64 శాతానికి పెరిగింది. లక్ష్యాలను సాధించడానికి దశాబ్దాల సమయం పట్టవచ్చేమో గానీ, సానుకూల ఫలితం మాత్రం తప్పకుండా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన హరితహారం కార్యక్రమం అందుకు చక్కటి ఉదాహరణ. దేశంలో అటవీ విస్తీర్ణం పెంపుదలలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ), డౌన్ టు ఎర్త్ నివేదిక ప్రకారం.. 2019 నుంచి 2021 వరకు రాష్ట్రంలో 7 శాతం అటవీ విస్తీర్ణం పెరిగింది. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన 'హరితహారం' కార్యక్రమమే దీనికి ప్రధాన కారణం. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన హరితహారం కార్యక్రమం అందుకు చక్కటి ఉదాహరణ. దేశంలో అటవీ విస్తీర్ణం పెంపుదలలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ), డౌన్ టు ఎర్త్ నివేదిక ప్రకారం.. 2019 నుంచి 2021 వరకు రాష్ట్రంలో 7 శాతం అటవీ విస్తీర్ణం పెరిగింది. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన 'హరితహారం' కార్యక్రమమే దీనికి ప్రధాన కారణం. ఈ కార్యక్రమం కింద గత తొమ్మిదేండ్లలో (2015-2023) 273 కోట్ల మొక్కలు నాటారు. అంతేకాదు, తెలంగాణలో పుట్టి దేశవ్యాప్తంగా ఎంతో పేరు తెచ్చుకున్న గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 19.5 కోట్ల మొక్కలను నాటడం ఒక రికార్డు. రాజ్యసభ మాజీ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ ప్రారంభించిన ఈ కార్యక్రమం దేశంలోని ప్రతీమూలకు చేరింది. సెలబ్రిటీలందరూ దీనిలో భాగస్వాములయ్యారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ కింద కొంతమంది ప్రముఖులు అడవులను దత్తత తీసుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో ఐయూసీఎన్ రెడ్ లిస్ట్‌ను ఇప్పుడు భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు మరో హెచ్చరికగా చూడాల్సిన అవసరమున్నది. 2030లోపు అటవీ నిర్మూలనను పూర్తిగా అరికట్టాలనే 140 దేశాల సంకల్పం నెరవేరే పరిస్థితులు కనిపించడం లేదు. అంతర్జాతీయంగా అందుకు కావాల్సిన చిత్తశుద్ధి కొరవడటమే అందుకు కారణం. అటవీ నిర్మూలనను అరికట్టే దిశగా కొంతమేరకు వృద్ధి కనిపిస్తున్నా, రెడ్ లిస్ట్ ప్రకారం చూస్తే అది ఏ మాత్రం సరిపోదు. ఇంకా వేగవంతంగా చర్యలు చేపట్టాలి. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ప్రణాళికలను కఠినంగా అమలు చేయాలి. ఐయూసీఎన్ రెడ్ లిస్ట్‌లో ఉన్న వృక్షజాతులను పరిరక్షించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. ప్రపంచ దేశాలు మేల్కొని ఈ విషయమై సంబంధిత ప్రభుత్వ సంస్థలతో చర్చించాలి. తగు చర్యలను సత్వరమే చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న అడవులను కాపాడేందుకు వాటిని జాతీయ పార్కులుగా, రిజర్వ్ ఫారెస్టులుగా ప్రకటించాలి. తద్వారా చెట్ల నరికివేత ఆగుతుంది. అదే సమయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలి. గ్రీన్ ఇండియా చాలెంజ్ లాంటి కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా రావాల్సిన అవసరమున్నది. సమాజాన్ని, స్వచ్ఛంద సంస్థలను, వివిధ సంఘాలను, కార్పొరేట్ కంపెనీలను, సెలబ్రిటీలను అందులో భాగస్వాములను చేయాలి. సామాజిక అడవుల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలి. మనిషి నివసించడానికి, జీవించడానికి ఒకవేళ మరో గ్రహం అనుకూలంగా ఉందంటే.. దానర్థం భూమిని నిర్జీవంగా వదిలేయాలని కాదు. ఈ పుడమిపై ఉన్న జీవవైవిధ్యాన్ని కాపాడటం ప్రతీ మానవుడి విధి. భూమి తనంతట తాను నిర్జీవమయ్యే పరిస్థితి రావడానికి ఇంకా కొన్ని వందల కోట్ల సంవత్సరాలు ఉన్నప్పటికీ, మానవ తప్పిదాల వల్ల అది నేడో రేపో అనే స్థితికి వచ్చింది. ఈ భూమిపైనున్న అన్ని జీవరాశులకు సమాన హక్కులున్నాయి. మానవులకు ఎంత హక్కుందో చెట్టు, పుట్ట, జంతువుకు అంతే హక్కుంది. వాటికి లేనిది మనిషికున్నది మేధస్సు మాత్రమే. తమ ఆవాసాన్ని కాపాడుకోవడానికి ఆ మేధస్సును వాడుకోవాలే గాని, నాశనం చేయడానికి కాదు. ఒక జాతి తప్పు మరో జాతికి మరణ శాసనాన్ని రాయకూడదు. దీన్ని గుర్తెరిగి మేలుకున్నప్పుడే మానవుడు తన బాధ్యతను నెరవేర్చినవాడవుతాడు.

# ఉగ్రవాదులను చంపకూడదు

# పట్టుకుని దాడులపై ప్రశ్నించాలి ఫరూక్ అబ్దుల్లా



జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులను చంపకూడదని అన్నారు. ఇటీవల ఉగ్రదాడులు పెరుగడం వెనుక సూత్రధారులను గుర్తించడం కోసం ఉగ్రవాదులను హతమార్చడం కంటే వారిని పట్టుకోవాలని శనివారం సూచించారు. పట్టుకున్న ఉగ్రవాదులను విచారించడం ద్వారా ఈ దాడులు నిర్వహించే విస్తృత నెట్‌వర్క్‌లు, మాస్టర్‌మైండ్స్ గురించి తెలుస్తుందని అన్నారు. కాగా, బుద్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై దర్యాప్తు జరుపాలని ఫరూఖ్ అబ్దుల్లా డిమాండ్ చేశారు. జమ్ముకశ్మీర్‌లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర జరుగుతోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. 'ప్రభుత్వం ఏర్పడగానే ఇలా ఎందుకు జరుగుతోంది? ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నించిన వ్యక్తులే ఇలా చేశారా అనే సందేహం ఉంది. వాళ్లను (ఉగ్రవాదులను) పట్టుకుంటే ఇలా ఎవరు చేస్తున్నారో తెలుస్తుంది. అందుకే వారిని చంపకూడదు. వారిని పట్టుకోవాలి. వారి వెనుక ఎవరున్నారో అడగాలి. ఒమర్ అబ్దుల్లాను అస్థిరపరిచేందుకు ప్రయత్నించే ఏజెన్సీ ఉందో లేదో చెక్ చేయాలి' అని మీడియాతో అన్నారు. ఉగ్రదాడుల వెనుక పాకిస్థాన్ ప్రమేయం ఉందా లేదా అన్నది కూడా దర్యాప్తులో తెలుస్తుందని స్పష్టం చేశారు. అయితే ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి.




## తారక్‌తో సుకుమార్ సినిమా

పుష్ప 2తో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ కొట్టిన దర్శకుడు సుకుమార్ కొత్త ప్రాజెక్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. 'పెద్ది' సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత రామ్‌చరణ్‌తో సినిమా చేయాల్సివుంది. దీనికోసం ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ కొనసాగిస్తున్నారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ (తారక్) 'వార్ 2'లో నటిస్తున్నారు. త్వరలో ప్రశాంత్‌నీల్ ప్రాజెక్టులో చేరుతారు. ఇలాంటి పరిస్థితుల్లో తారక్‌తో సుకుమార్ భేటీపై ఇండిస్ట్రీలో చర్చలు కొనసాగుతున్నాయి. సుకుమార్ సతీమణి తబిత ఇన్‌స్టాలో వీరిద్దరూ కలిసి ఉన్న ఫొటోను షేర్‌చేశారు. 'తారక్‌కి ప్రేమతో' అని సుకుమార్ భుజంపై తారక్ వాలి ఉన్న ఫొటోని పోస్ట్‌చేశారు. దీన్ని తారక్ రీపోస్ట్ చేయగా%ొ% మళ్లీ దీన్ని సుకుమార్ రీ పోస్టు చేసి 'మై అభిరామ్' అని రాసుకొచ్చారు. గతంలో సుకుమార్..ఎన్టీఆర్‌తో 'నాన్నకు ప్రేమతో' సినిమా తీయగా అది బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. తాజాగా వీరిద్దరు భేటీపై కొత్త ప్రాజెక్టుకు రంగం షురూ అంటూ ఇండిస్ట్రీలో చర్చలు కొనసాగుతున్నాయి.






## నాగ సాధువుగా తమన్నా అద్భుతమైన నటన

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నేచరల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలా గ్ రైటర్ గా మల్టిపుల్ రోల్స్‌లో వర్క్ చేశారు. అలాగే డైరెక్షన్ సూపర్ విజన్‌ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్ బ్యానర్స్ పై డి.మధు నిర్మిస్తున్నారు. ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. నాగ సా ధువుగా తమన్నా భాటియా అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయి న్ తమన్నా మాట్లాడుతూ " సంపత్ నంది ఈ సినిమాలో నా పాత్రని రాసిన విధానం చాలా అద్భుతం గా ఉంటుంది. వశిష్ట సింహ తన అద్భుతమైన నటనతో సినిమాను మరో స్థాయికి తీసుకువెళ్లాడు.

## అభిమానుల ఫ్రస్టేషన్ న్యాయమే కానీ

ది రాజా సాబ్ విషయంలో జరుగుతున్న ఆలస్యం, అప్డేట్స్ లేకుండా కనిపిస్తున్న నిర్లిప్తత ఫ్యాన్స్ ని ఫ్రస్టేట్ చేస్తున్న మాట వాస్తవం. దర్శకుడు మారుతీ తన ఎక్స్ లో పెడుతున్న ట్వీట్స్ కు కామెంట్స్ పెట్టకుండా ఆప్షన్ ఎంచుకోవడం చూస్తే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిన్న తత్వం అనే చిన్న సినిమాకు విష్ చేసిన మారుతీ దాని కింద ఎవరూ రెస్పాండ్ కాకుండా చూసుకున్నారు. ఇవాళ పుణ్యక్షేత్రాల సందర్శన సందర్భంగా పెట్టిన ఫోటోలకు ఎలాంటి రిస్ట్రిక్షన్ లేకపోవడంతో యథావిధిగా ఫ్యాన్స్ కామెంట్స్ తో దాడి చేశారు. నిజానికి ఇక్కడ మారుతీ వైపే అన్ని వేళ్ళు లేవు. రకరకాల కారణాలతో రాజా సాబ్ కు బ్రేక్ పడింది.కొంచెం టైం పట్టేలా ఉండటంతో ప్రభాస్ ఫౌజీ వైపు ఎక్కువ దృష్టి పెట్టాడు. అయితే డార్లింగ్ ఫ్యాన్స్ వెర్షన్ వేరేలా ఉంది. రాజా సాబ్ ని ఏప్రిల్ నుంచి వాయిదా వేసుకున్నాక కనీసం ఇంకో రెండు మూడు నెలల్లో రిలీజ్ చేసేలా ప్లాన్ చేసుకోవాలి కానీ ఇలా కాలం వృథా చేస్తూ పోతే ఉన్న బజ్ కూడా తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. అసలు ఈ ఏడాది వస్తుందా రాదానే అనుమానాలు వాళ్లలో బలంగా ఉన్నాయి. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ వైపు నుంచి ఫ్రెష్ గా వాయిదా గురించైనా సరే ఒక అఫీషియల్ అప్డేట్ వస్తే అభిమానుల అసంతృప్తిని కొంత తగ్గించవచ్చు. అసలే ప్రభాస్ లైనప్ చాలా పెద్దది ఉంది. రాజా సాబ్, ఫౌజీ, స్పిరిట్, సలార్ పార్ట్ 2 శౌర్యంగపర్వం, కల్కి 2 ఇలా దర్శకులందరూ క్యూ కట్టి ఉన్నారు. అన్నీ లెక్కేసుకుంటే పేపర్ మీద బడ్జెట్ రెండు వేల కోట్లు దాటిపోతుంది. టయర్ 1 స్టార్ హీరోల్లో వేగంగా ప్యాన్ ఇండియా మూవీస్ చేస్తున్న ప్రభాస్ రిలీజ్ ప్లానింగ్ పరంగా అంతే స్పీడ్ గా లేకపోవడం పట్ల ఫ్యాన్స్ ఆందోళన చెందడం న్యాయమే. ప్రాజెక్టు మొదలుపెట్టినప్పుటి ట్యూన్స్ ఇప్పుడు అవుట్ డేట్ అయ్యాయని, కొత్త పాటలు కంపోజ్ చేస్తున్నానని ఇటీవలే తమన్ చెప్పడం మరో కొసమెరుపు. చెట్టెక్కిన భేతాళుడిలా రాజా సాబ్ ఆగమనం త్వరలో అయితే జరిగేలా లేదు.




## ఊర్వశి రౌతేలా క్రేజ్.. డాకు మహారాజ్ చిత్రానికి అవార్డ్!

బాలీవుడ్ భామ ఊర్వశి రౌతేలా ఈ ఏడాది డాకు మహారాజ్‌తో టాలీవుడ్ ప్రియులను ?అలరించింది. బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమాలో కీలక పాత్ర పోషించింది. అంతేకాకుండా ఈ సినిమాలో దబిడి దిబిడి సాంగ్‌తో ఫ్యాన్స్‌ను మెప్పించింది. అయితే ఈ పాటపై పెద్దఎత్తున వివాదానికి దారితీసింది. ఈ సాంగ్ కొరియోగ్రఫీపై పలువురు విమర్శలు చేశారు. ఇవన్నీ పక్కన పెడితే తాజాగా బాలీవుడ్ భామను ఓ అవార్డ్ వరించింది. ఫ్యాన్స్ ఫేవరేట్ ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్-2025కు ఎంపికైంది ముద్దుగుమ్మ. డాకు మహారాజ్ చిత్రంలో ప్రదర్శనకు గానూ గోల్డెన్ క్వీన్ అవార్డ్‌ను దక్కించుకుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. అవార్డ్ చేతిలో పట్టుకుని ఉన్న ఫోటోలను షేర్ చేసింది. అంతే కాకుండా తనకు సపోర్ట్ చేస్తున్న అభిమానులకు ధన్యవాదాలు తెలిపింది.

## అదరగొట్టిన 'లెనిన్' గ్లింప్స్...

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెం ట్స్ యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేనితో భారీ సినిమాను నిర్మిస్తున్నాయి. 'అఖిల్ 6'ని అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్కినేని అఖిల్ పుట్టినరోజును పురస్కరించుకుని అఖిల్ 6వ చిత్రానికి లెనిన్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ప్రకటించారు. మురళీ కిశోర్ అబ్బూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు మురళీకిశోర్ అబ్బూరు. ఇంటెన్స్, యాక్షన్ ప్యాక్డ్ ఎక్స్‌పీరియన్స్ తో రాయలసీమ నేపథ్యంలో రోమాలు నిక్కబొడుచుకునేలా సాగింది లెనిన్ గ్లింప్స్. టైటిల్ గ్లింప్స్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రారంభమైంది. ఆధ్యాత్మిక అంశాలను చొప్పిస్తూ ఆద్యంతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు మేకర్స్. అఖిల్ అక్కినేని%ొ% స్టన్నింగ్ లెనిన్ పాత్రకు అద్భుతంగా సరిపోయారు. ఆయన దట్టమైన మీసం, పొడవాటి జుట్టు మ్యాచో అవతార్‌కు పక్కాగా సూట్ అయ్యాయి. అఖిల్ సరసన శ్రీలీల నటిస్తున్న విషయం గ్లింప్స్‌లో తెలియజేశారు. టైటిల్ గ్లింప్స్‌లో మాసివ్ యాక్షన్ మొమెంట్స్, పంచ్ మాత్రమే కాదు పవర్‌ఫుల్ డైలాగ్ కూడా ఆడియన్స్‌ని కట్టిపడేసింది. 'పుట్టేటప్పుడు ఊపిరి ఉంటుంది రా, పేరు ఉండదు. పోయేటప్పుడు ఊపిరి ఉండదు, పేరు మాత్రమే ఉంటుంది' అని రాయలసీమ యాసలో అఖిల్ చెప్పిన డైలాగ్ సింపుల్‌గా అదుర్స్ అంతే. ఒళ్లు గగుర్పొడిచేలా సాగింది లెనిన్ టైటిల్ గ్లింప్స్.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332